

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 1 నవంబర్ 2025




చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో ఐదు మందికి ఉరి శిక్ష

# దేశంలోనే... సంచలన తీర్పు

బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు, ప్రథమ విట్‌నెస్‌కు రూ.20లక్షలు చెల్లించాలని ఆదేశం

తీర్పుపై ఉలిక్కిపడ్డ రాష్ట్రం

అన్యాయంపై న్యాయ పోరాటమే గెలిచిందన్న కటారి కుటుంబం

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

దేశంలోని న్యాయస్థానాలలో జిల్లా న్యాయస్థానం సంచలనమైన తీర్పును వెలువరించింది. చిత్తూరు మేయర్ కటారి అనురాధ దంపతుల జంట హత్య కేసులో ప్రధాన దోషులుగా చేరిన ఐదు మందికి మరణశిక్ష విధిస్తూ శుక్రవారం జిల్లా న్యాయస్థానంలోని తొమ్మిదవ అదనపు మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు తీర్పును వెలువరించారు. న్యాయమూర్తి వెలువరించిన తీర్పు రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. గతంలో ఎక్కడ విననటువంటి తీర్పును న్యాయబద్ధంగా కేసును పూర్తిగా విచారించి దోషులను నిర్ధారించి ఒకేసారి ఐదు మందికి ఉరిశిక్ష ఇవ్వడం ఇదే ప్రథమమని కూడా తెలుస్తోంది. అలాగే మరణశిక్షతో పాటు బాధిత కుటుంబానికి నష్టపరిహారం కింద రూ.50లక్షలు, ఈ కేసులో ప్రథమ సాక్షిగా ఉన్న వ్యక్తికి మరో రూ.20 లక్షలను చెల్లించాలని, లేనియెడల దోషులకు మరో ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని కూడా తీర్పునిచ్చారు. ఈ తీర్పుపై దోషులకు సంబంధించి న్యాయవాది హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కూడా తెలియజేశారు. బాధిత కుటుంబానికి సంబంధించిన న్యాయవాది న్యాయమే గెలిచిందని కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపిన

మిగతా 4లో



కటారి దంపతుల ఫైల్



ఉరిశిక్ష పడ్డ దోషులు చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, మంజునాథ్, జయప్రకాశ్ రెడ్డి, వెంకటేష్‌లు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మైనర్‌పై అఘాయిత్యం

అదుపులో నిందితుడు

ఎస్పీ, అడిషనల్ ఎస్పీ విచారణ

కఠిన చర్యలు తీసుకోవాలి: సంఘాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడి బొడ్డున భద్రతావలయంలో ఉండే ప్రాంతీయ వైద్యశాలలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో గూడూరు పట్టణానికి చెందిన ఎస్‌కె జమీర్‌బాష(48) అనే వ్యక్తి మద్యం మత్తులో ఎమర్జెన్సీ వార్డులో తల్లితోపాటు ఉన్న బాలిక (8)ను ఆసుపత్రిలోనే నిర్మానుషంగా ఉన్న గదిలోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి ప్రయత్నించినట్లు తెల్సింది. ఆ బాలిక అరవడంతో నిద్రలోకి జారుకుంటున్న వార్డులోని పేషెంట్ సహాయకులు అక్కడకు చేరుకుని నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఆసుపత్రిలో కొందరు ఆ సమయంలోనే పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెల్సింది. అయితే ఉదయం 11గంటల వరకు ఆ సంఘటనను పెద్దగా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఎట్టకేలకు దీనిపై స్పందించిన పోలీసులు గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో దారుణ ఘటన ఉరుకులు పరుగులు పెట్టారు. వివరాల్లోకి వెళితే ఆసుపత్రి జనరల్ వార్డులో అనారోగ్యంతోఉన్న తండ్రితో కలసి అత్యవసర విభాగంలో ఉన్న బాలికపై అర్ధ రాత్రి సమయంలో 48 సంవత్సరాల వ్యక్తి అత్యాచారయత్నంకు పాల్పడ్డాడు. అదే వార్డులో తోటి పేషంట్లతో ఉన్న వారు చూసి వ్యక్తికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. దీనిపై జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, అడిషనల్ ఎస్‌పి రఘురామాచారి సంఘటనపై విచారణ నిర్వహించినా ఎటువంటి సమాచారం ఇవ్వక పోవడం విశేషం. ఉదయం నుంచి




మిగతా 2లో

## బాబు నగర్ అభివృద్ధికి అన్నివిధాలుగా చర్యలు

కడ పీడీ వికాస్ మర్మత్



8లో

## ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి

జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ ర్యాలీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పిస్తూ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో "రన్‌ఫర్‌యూనిటీ" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జాతీయ ఏకతా దినోత్సవం సందర్భంగా తిరుపతి పోలీస్ గ్రౌండ్ నుండి ఎంఆర్ పల్లి కూడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, నగర ప్రజలు అశేషంగా పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సర్దార్ పటేల్ చిత్రపటానికి జిల్లా అదనపు ఎస్పీలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాంతి భద్రతల అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారి సర్దార్ పటేల్ సేవలను స్మరించి ఆయన త్యాగాలను కొనియాడారు. ర్యాలీని అదనపు ఎస్పీలు రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు), నాగభూషణ రావు (నేర విభాగం), శ్రీనివాస రావు (సాయుధ దళం) ప్రారంభించారు.



**ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సందేశం...** భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యం


మిగతా 2లో

## మా మండలం... మా ఇష్టం

మమ్ములను ఆపేదెవరు... మమ్ములను అడ్డుకునే అధికారి ఎవరు

యాదమరి మండలం పరిధిలోని సర్వేయర్ల తీరు

సర్వేయర్లకు కొందరు అధికార పార్టీ నాయకుల అండ!



**యాదమరి, మేజర్‌న్యూస్:**

మా మండల పరిధి మా ఇష్టం.. మా అరాచకాలను ఆపేదెవరు, మా అధికారాన్ని అడ్డుకుని పైఅధికారులు ఎవరన్న ధమాతో నేటికీ యాదమరి మండల పరిధిలోని కొంతమంది వీఆర్వో, సర్వేయర్లు తమ అవినీతిని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. వీరికి ప్రధానంగా ప్రత్యక్ష పరోక్ష సహాయ సహకారాలను అందిస్తున్న కొంత మంది కూటమి నాయకులు నేటి దినపత్రిక సూర్యనందు ప్రచురితమైన కథనానికి స్పందించి భయపడించే ధోరణికి పూనుకుంటున్నారు. ఇందులో కొంత మంది నాయకులయితే ప్రభుత్వం తమదని తమకు చెప్పకుండా ఎలాంటి వార్తా కథనాలు రాయకూడదని హుకుం జారీ చేసినట్లు కూడా జారీ చేస్తున్నారు. మండల పరిధిలో ఏది జరిగిన వారి కనుసైగల్లోనే జరగాలని కొంతమంది అధికారులకు సైతం సంకేతాలు పంపించినట్లు కూడా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పత్రికలో వచ్చిన కథనానికి వారు సృష్టించిన తీరుపై నేటి దినపత్రిక సూర్య పార్టీ అధిష్టానా దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు నారాలోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తమ కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి సహించమని తమ సైనికులు కూడా ఎక్కడ అవినీతికి అండగా ఉండకూడదని చెబుతున్న వారి మాటలను ఖాతారు చేయకుండా కొంతమంది నాయకులు ఇలాంటి అవినీతి సిబ్బందికి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని గుసగుసలు. ఇక అవినీతికి పాల్పడుతున్న కొంత మంది వీఆర్వో, ఓ మండలస్థాయి సర్వేయర్ గురించి పరిశీలిస్తే వీరి ఆగడాలు ఎలాంటి కథనాలకు ఆపకుండా తమను ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతో శుక్రవారం కూడా ఒకటి రెండు గ్రామాల్లో సర్వేకి వెళ్లినట్లు అక్కడ వారి వద్ద నుండి

మిగతా 2లో

## దేశ ఐక్యత కోసం నిరంతరం కృషిచేసిన నాయకుడు పటేల్

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్, రన్ కార్యక్రమమును ర్యాలీ ద్వారా కళాశాల ఆవరణనుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించి భారత దేశంలోని ముఖ్యమైన నాయకుడు దేశ ఐక్యత కోసం నిరంతరం కృషిచేసిన మహానాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో విడివిడిగా ఉన్న సంస్థానాలను స్వాతంత్ర నంతరం ఒకటిగా చేసేందుకు హర్నిషం కృషి చేసిన నాయకుడు అసాధ్యం అనుకున్న దేశాయిక్యతను భారత దేశ తొలి హెూం మంత్రిగా పనిచేసిన ఏకైక నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సుసాధ్యము చేశాడని అలాగే భారత దేశ మాజీ ఉప ప్రధాని మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ కళాశాల నుండి ఏక్త ర్యాలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చివరి వరకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ మల్లప్ప నాయుడు, హెడ్ కానిస్టేబుల్ కిరణ్, సురేష్, వేదవతి, వనజ, టీచరు జనార్ధన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల, పోలీసు సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.



## కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట మునిసిపల్ పరిధిలోని 9, 12 వార్డులలో సూళ్లూరుపేట మాజీ ఎంఎల్ఏ కిలివేటి సంజీవయ్య ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్‌కు అందిస్తామన్నారు. అలాగే నవంబర్ 4వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంధ విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి మణి రెడ్డి, కార్యక్రమ పట్టణ ఇంచార్జ్ మద్దాలి సోమశేఖర్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణా రెడ్డి, చదలవాడ కుమార్, బైనా మల్లికార్జున రెడ్డి, అమరేంద్ర రెడ్డి,కటకం జయరామయ్య,7,8 వార్డుల కౌన్సిలర్లు గంధవల్లి సిద్దయ్య, బంగారుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని పాలచురు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎద్దల కృష్ణా రెడ్డి శుక్రవారం ఇంట్లో కుటుంబసభ్యులతో ఉండగా ఒక్కసారిగా షార్ట్‌సర్క్యూట్ రావడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భయ భ్రాంతులకుగురై బయటకు వచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పే చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎవరికి నష్టం వాటిల్ల లేదు. ఈ అగ్ని ప్రమాదంకో గ్రామ రెవిన్యూ అధికారి మోబీనా ఉన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ర్యాలీ చేపట్టారు. శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం వారిచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగ రచనలతో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీ చైర్మన్గా వ్యవహరించాలని తెలియజేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ధైర్య సాహసాల ప్రదర్శించి దేశభక్తుడుగా సమైక్య వాసిగా పేరుగాంచిన పటేల్ సంకల్పంతో ఉక్కుమనిషి ఖ్యాతి పొంది దేశ ఉప ప్రధానిగా వివిధ హెూదాలలో సేవ చేశారని గుర్తు చేశారు. ఈ ర్యాలీ జాతీయ నినాదాలతో బాలాజీ కాలనీ టౌన్‌క్లబ్, గాంధీ రోడ్డు మీదుగా కచ్చిపి ఆడిటోరియంకు చేరుకొని అతిథులుచే ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ అధ్యాపకులు డా. శారద, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో మైనర్‌పై అఘాయిత్యం

(మొదటిపేజీ తరువాయి)

బాధిత బాలికను పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకుని అధికారులు సంఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రిలో సంఘటన జరిగిన సమయంలో పలువురు పేషెంట్ బంధువులు, ఆసుపత్రి సిబ్బంది కూడ ఉన్నట్లు తెల్సింది. దీనికితోడు ఆసుపత్రి సిసి టివి నిఘాలో ఉన్నట్లు తెల్సింది. ఆ కోణంలోనూ కూడ పోలీసులు అధికారులు ఆసుపత్రిలో సిసి టివి ఫుటేజ్ తీసుకొని విచారణ చేయాల్సిన ఉంది. దీంతోపాటు ఆసుపత్రి సెక్యూరిటీ విభాగం ఇన్‌చార్జ్ కూడ నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రిలోని డాక్టర్లు సిబ్బంది వార్డుల్లోని పేషెంట్లను గాలికి వదిలేసి ఇష్టానుసారం వ్యవహరిస్తారన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై కూడ ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. మరోపక్క



బాలికపై అత్యాచార యత్నానికి ఒడిగట్టిన జమీర్‌బాషాపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మా మండలం... మా ఇష్టం...

(మొదటిపేజీ తరువాయి)

నగదు వసూలు చేసినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. గతంలో బైరెడ్డిపల్లి మండలంలో పనిచేసిన ఓ సర్వేయర్‌ను అక్కడ టిడిపి చెందిన కొంతమంది నాయకులే అతని తీరు నచ్చకుండా బలవంతంగా బదిలీ చేయించడంతో ఆ నాయకుడు తన అరాచకాలను యాదమరి మండలంలో కూడా విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకా మండల స్థాయి అధికారి కావడంతో అతను చెప్పిందే వేదం అని భావించి అతని కింద మండల పరిధిలోని వివిధ పంచాయతీలో పనిచేస్తున్న కొంతమంది వీఆర్వోలు కూడా వారి వారి స్టైల్లో వారు కూడా అమ్యామ్యాలను దండుకుంటున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వీరి అరాచకాలను అడ్డుకోవలసిన అధికారి కొత్త కావడంతో అతనికి కొంతమంది కూటమి నాయకుల నుండి ఒత్తిడి ఉండడంతో వారిపై చర్యలు తీసుకునేందుకు సాహసించడం లేదని కూడా ఆరోపణలు చెక్కర్లు కొడుతున్నాయి. యాదమరి రెవెన్యూ, కుక్కల పల్లి, మాధవరం, కాశిరాల, చిన్న రెడ్డిపల్లి తదితర గ్రామాలలో వీరి అరాచకాలను అలాగే ఓ విలేజ్ సర్వేయర్ ఓ రైతు వద్ద 20 వేల రూపాయల నగదు ఆరు క్రామ్పున్ ఫ్యాన్లను తీసుకొని తప్పుడు నివేదిక ఇచ్చిన దానిపై మండల పరిధిలో వివిధ పంచాయతీల్లో కొంతమంది మండల సర్వేయర్లు పంచాయతీ సర్వేయర్ల ద్వారా మండలల స్థాయి ఓ సర్వేయర్ చేస్తున్న మరికొన్ని కథనాలు నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు మరో తీసుకరానున్నది.

# ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి

(మొదటిపేజీ తరువాయి)

కలిగిన నాయకులలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఒకరు.



ఆయన దృఢ సంకల్పం, దేశభక్తి, దూరదృష్టి భారత ఐక్యతకు పునాది వేశాయి. ప్రజలందరిలో 'దేశమంతా ఒక్కటే' అనే భావనను బలపరచడమే ఈ 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం," అని ఎస్పీ పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం విభిన్న జాతులు, భాషలు, సంస్కృతులు కలిగిన 562 సంస్థానాలను ఏకీకృత భారతదేశంగా రూపుదిద్దిన మహనీయుడు సర్దార్ పటేల్ గారు. ఆయన స్ఫూర్తితో దేశ ఐక్యతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత," అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు), నాగభూషణ రావు (నేర విభాగం),శ్రీనివాస రావు (సాయుధ దళం), డిఎస్పీలు, ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** తమ్మినపట్నం గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకి ప్రభుత్వం ఇందించిన వరదసాయాన్ని తహసిల్దార్ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం ఒక్కో కుటుంబానికి 25 కేజీలు బియ్యం, కంది పప్పు, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు కిలో వంతున చక్కర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాయకులు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సతీష్‌యాదవ్ మత్స్యకార సీనియర్ నాయకులు బక్షాని రామయ్య టీడీపీ తిరుపతి పార్లమెంట్ మత్స్య సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి మేకల వెంకయ్య గ్రామ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ బాలాజీ డీలర్ కరవయ్య, సచివాలయం సిబ్బంది, పాల్గొని విజయవంతం చేశారు.

**ఉడతావారిపార్లపల్లిలో...** ఉడతవారి పార్ల పల్లి వరద బాధిత కుటుంబాలకి ఒక్కో కుటుంబానికి 25 కేజీలు బియ్యం, కంది పప్పు కిలో, ఉల్లిగడ్డలు కిలో ఆలుగడ్డలు చక్కర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల బీసీసెల్ అధ్యక్షులు మేకలకుమార్,సర్పంచ్ బొమ్మల త్రివిక్రమ్, ఉప సర్పంచ్ అరిపి నేటి విజయభాస్కర్, గ్రామపార్టీఅధ్యక్షులు వెంకటయ్య, ఉపాధ్యక్షులువెంకటరమణ, వీఆర్ఓ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ అశోక్, సచివాలయం సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో...** గూడూరు ఏఎంసి పరిధిలోని గూడూరు, చిల్లకూరు మండల పరిధిలో బాధిత కుటుంబాలకి కిలో ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ, ఏఎంసి చైర్మన్ నీరజ పట్టాభి రామిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సోమిశెట్టి చెంచురామయ్య, సెక్రటరీ, డైరెక్టర్ వేముల సునీల్, చిల్లకూరు పిఏసిఎస్ చైర్మన్ కొండా రామచంద్ర రెడ్డి, డైరెక్టర్లు, రాజేంద్ర పాల్గొన్నారు.



## పేటశ్రీకి ఎస్వీయూ అధికారులు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ పూర్వ ఆచార్యులు పేట శ్రీనివాస్ రెడ్డి రాసిన తిరుపతి కథలకు సాహిత్య పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు శుక్ర వారం ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య నరసింగరావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడును ఆయన కలిశారు. ఈ సందర్భంగా అధికారులు పేటశ్రీని సత్కరించి అభినందించారు.



## పోలీసులు కొవ్వొత్తులతో ర్యాలీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలు భాగంగా శుక్రవారం వాకాడు ఎస్సై నాగబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. వాకాడు బీసీ కాలనీ స్వర్ణముఖి సర్కిల్ రోడ్లో పోలీసులు కొవ్వొతులతో పోలీసులు అమర్ హై అంటూ నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ నిఖిల్, రమణ, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హౌసింగ్ కార్యాలయం మూత

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం హౌసింగ్ కార్యాలయం ప్రతిరోజు మోత వేయడం జరుగుతుంది. ఈ శాఖను పట్టించుకునే నాధుడే లేడు. మండల ప్రజలకు ఈ హౌసింగ్ కార్యాలయం వలన ఉపయోగంలేదు అనిపిస్తున్నది. ఎప్పుడు చూసినా ఆఫీసుకు తాళం వేసి ఉండడం జరుగుతున్నది. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఈఆఫీసు ఉన్నది. ఈ కార్యాలయానికి హౌసింగ్ అధికారులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి హౌసింగ్ ఆఫీస్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## విలువల ఆధారిత విద్యకు కృషి చేసిన ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.కె.పురం గ్రామానికి చెందిన ఎం.జయరామి రెడ్డి కుమారుడు ఎం.సోమశేఖర్ హైదరాబాద్ హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో "ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు" అందుకున్నారు. పిల్లల్లో విలువల ఆధారిత విద్యను ప్రోత్సహించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారు. ఆయన నాయకత్వంలో విద్యార్థులు విద్యా రంగంలోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలోనూ గణనీయమైన పురోగతి సాధించారు. సోమశేఖర్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను, ప్రేరణను కలిగించింది. సమాజంలో విలువలను పెంపొందిస్తూ, విద్యార్థుల స్థాయిని మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.



## వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్నకుమార్ రెడ్డి



**కోట, మేజర్‌న్యూస్:** చెముడుగుంట లోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో కోట గ్రామానికి చెందిన మంగాపురం రమేష్ బాబు, శ్రీదేవి దంపతుల కుమారుడు కార్తిక్ సాయి – లోకహితల కళ్యాణ మహోత్సవంకు హాజరైన మాజీ మంత్రి,వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నూతననూతన వధూవరులను ఆశీర్వాడించారు.

## పటేల్ సంకల్పమే విద్యార్థులకు స్ఫూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పటేల్ దార్శనికత, ధైర్య సాహసాలు, ఏకీకరణ స్ఫూర్తి భావితరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన దేశ భక్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. మన అంతిమ లక్ష్యం ఒకే దేశం శ్రేష్టమైన దేశమని చెప్పిన పటేల్ మాటలు స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడుటలో పునరంకితమవుతామని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసిసిటీవో లోకేష్ రెడ్డి, పౌరశాస్త్ర అధ్యాపకుడు డా. సి.ఎల్.చెన్నా రెడ్డి, ఎన్‌సిసి క్యాడేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో విద్యార్థినిలుసైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా వర్సిటీ, అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమాదేవి అన్నారు. బైరాగి పట్టెడలోని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థినిలకు శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రోజు రోజుకీ అభివృద్ధి చెందుతున్న నూతన టెక్నాలజీపై ఆధారపడుతున్నామని దీనివల్ల అనేక నష్టాలు కలుగుతాయని తెలియజేశారు. కంప్యూటర్ ఇంటర్నెట్ వంటి పరికరాల ఉపయోగించేటప్పుడు వ్యక్తిగత ఆర్థిక భద్రతాపరమైన నష్టాలు కలుగుతాయని, ఫిషింగ్, బ్యాంకింగ్ మోసాలు, గుర్తింపు దొంగతనం, హ్యాకింగ్, సైబర్ స్టాకింగ్, డేటా ఉల్లంఘనలు, సోషల్ మీడియా మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్ ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాధారాణి, డాక్టర్ ఎం. ఇంద్రాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## తుంబ కుప్పం పీహెచ్సీ ఆసుపత్రి అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలం పరిధిలోగల తుంబ కుప్పం గ్రామపంచాయతీలో గల పీహెచ్సీ ఆసుపత్రిని అస్మాత్తుగా శుక్రవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ రోగులకు చేస్తున్న వైద్య సేవలు ఉద్యోగుల పనితీరును డాక్టర్ లోహితుని అడిగి తెలుసుకున్నారు లోహిత్ డాక్టర్కు జిల్లా కలెక్టర్ రోగులు పట్ల బాధ్యతగా మెలగాలి మందులు కొరత లేకుండా చూసుకోవాలి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ తగు సూచనలు సలహాలు డాక్టర్ లోహితుకు వైద్య సిబ్బందికి తెలియజేశారు జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బంది పిహెచ్సి సెంటర్ నందు రికార్డులను హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్వోలు క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందించాలని సూచించారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కలెక్టర్ నిధుల నుండి, ఫ్రిడ్జ్, చిన్నపిల్లలకు ఉష్ణోగ్రత పెంచుటకు వాడే వామర మిషను, లేబర్ టేబుల్ మందులు ఉంచేందుకు రేకర్ కలెక్ట నిధుల నుండి వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోహిత్, సెల్వరాజ్, హరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా ఏరియా ఆసుపత్రి : వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా కుప్పం ఏరియా ఆసుపత్రిని తీర్చిదిద్దనున్నట్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ అన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో ఆమె బాధ్యతల స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి కట్టపెట్టారని, ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేసి ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని వీటికి తోడు ప్రభుత్వం టాటాట్రస్ట్‌తో ఒప్పందం కుదుర్చుకోవడంతో అన్ని రకాల వైద్య సేవలు ఆసుపత్రిలోనే పేదలకు అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ఆసుపత్రికి మంచి పేరు వచ్చేలా పనిచేస్తామన్నారు. పేదలు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికిపోయి వేలకు వేలు సమర్పించుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి కారణమైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు.



## గిరిజనులు సమస్యలు తెలుసుకుంటున్న పేటబ్రదర్స్ మిత్రబృందం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ పర్యటనలో భాగంగా తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ గణపతి పురం గిరిజన కాలనీలో పర్యటించడం జరిగింది. గిరిజనులు దాదాపుగా 30 నుండి 35 సంవత్సరాలుగా నివాసముంటున్నామని ఇంకా గుడిసెలలో జీవనం సాగిస్తున్నామని తెలపడం జరిగింది, గత ప్రభుత్వంలో 30 కుటుంబాలకు గాను కేవలం 5 కుటుంబాలకు మాత్రమే ఇంటి పట్టాలిచ్చారని కనీసం ఆ ఇంటి స్థలం ఎక్కడ ఉన్నది ఆ స్థలం కూడా మాకు తెలియపరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 25 కుటుంబాలు గురించి అసలు ఆలోచన చేయలేదని చెప్పడం జరిగింది, మీ సమస్యలన్నిటిని శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కూటమి ప్రభుత్వంలో మీకు న్యాయం జరిగే లాగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. వీధి లైట్లు కూడా లేవని తెలపడంతో వెంటనే సర్పంచ్‌కి ఫోన్ చేసి సమాచారం అందించడం జరిగింది. వారం రోజులు లోపు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, తేజ, మనీ, ప్రదీప్ కుమార్, కల్లిపూడి వెంకటేష్, దినేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కుల దినోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సమాజంలోని పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికి సమానత్వం, స్వేచ్ఛ,హక్కులు కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు. వాకాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ మాట్లాడుతూ పాస్‌బుక్‌లో భూమి తగాదాలు సంబంధించిన టివి కార్యాలయానికి వచ్చి సలహాలు తీసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇంటింటి కొళాయిలు, తాగునీటి సరఫరా ఇస్తున్నామన్నారు. తాగునీటి సమస్యపై ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ నసీం అలీ, పంచాయతీరాజ్ ఇంజనీర్ కిరణ్, ఏపీఓవిజయ, ఏపిఎం పోలమ్మ, సీసీ సరోజినమ్మ, వీఆర్వో అరుణ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## టెట్‌కు ఉచిత శిక్షణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** టెట్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చిత్తూరు కుట్టి డీఎస్సీ శిక్షణ కేంద్రం డైరెక్టర్ పవన కుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక సబ్జెక్టు నిపుణులచే 30 రోజుల పాటు ఉచితశిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణా తరగతులు నవంబర్ 2 నుంచి పలమనేరు కుట్టికోచింగ్ సెంటర్లో ప్రారంభమవుతాయన్నారు. శిక్షణలో అతి సులభంగా టెట్ క్వాలిఫై అవ్వడం ఎలా? ఏయే పుస్తకాలు చదవాలి? ప్రిపరేషన్ విధానం ఎలా అనే అంశాలపై నిపుణులు విశ్లేషిస్తాంన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు కోచింగ్ సెంటర్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 9491844963 సంప్రదించాలన్నారు.

# దేశంలోనే సంచలన తీర్పు

మొదటిపేజీతరువాయి....

తర్వాతే తీర్పు వెలువడిందని తీర్పుపై బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇంతటి సంచలనం సృష్టించిన తీర్పుకు సంబంధించిన కేసు పూర్వ ఫలాలు ఇలా ఉన్నాయి. 2015 నవంబర్ 17వ తేదీ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అప్పటి మేయర్ కటారి అనురాధ ఆమె భర్త కటారి మోహన్లు మేయర్ ఛాంబర్ నందు ఉన్న సమయంలో ప్రస్తుతం న్యాయస్థానం దోషులుగా నిర్ధారించి ఉరిశిక్ష విధించిన చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి అలియాస్ వెంకట్, జై ప్రకాష్ రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ లు బుర్కా ధరించి తుపాకులు, వివిధ మరణ ఆయుధాలతో మేయర్ కార్యాలయంలోకి ప్రవేశించి విచక్షణారహితంగా తుపాకులతో కాల్చి కత్తులతో వేటాడి మరి హత్య చేయడం జరిగింది. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ జంట హత్యలను సవాలుగా తీసుకున్న పోలీసులు దీనిపై చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో హత్యలో 23 మంది భాగస్వాములుగా ఉన్నట్లు గుర్తించి ఛార్జిషీట్ లో నమోదు చేశారు అందులో ఏవన్‌గా చంద్రశేఖర్ అలియాస్ చింటూ, ఎటుగా వెంకటాచలపతి అలియాస్ వెంకట్, ఏత్రీగా జయప్రకాశ్ రెడ్డి, ఏ ఫోర్ గా మంజునాథ్, ఏ ఫైవ్ గా వెంకటేశులను పేర్కొంటూ మరో 18 మందిపై కేసు నమోదు చేశారు. అప్పటినుండి 10 సంవత్సరాలపాటు ఈ కేసులో ఉన్న ముద్దాయిలను సాక్షులను పూర్తిస్థాయిలో విచారించిన న్యాయస్థానం అక్టోబర్ 24 ఈ కేసులోని 23 మందిలో ఏ వన్ నుండి ఏ ఫైవ్ వరకు గల చంద్రశేఖర్, వెంకటాచలపతి, జై ప్రకాష్ రెడ్డి, మంజునాథ్, వెంకటేశులను దోషులుగా ప్రకటించడం జరిగింది. అలాగే ఈ కేసులో సంబంధం ఉన్న మరో 18 మందిని కేసులో నిర్దోషులుగా ప్రకటించడం జరిగింది. అయితే నిర్దోషులుగా బయటపడ్డ వారికి సంబంధించిన బెల్ బాండ్లను ఆరు నెలలు భద్రపరచాలని పోలీసులకు సూచించారు. నిర్దోషులుగా ప్రకటించిన వారికి విధించే శిక్షను అక్టోబర్ 27వ తేదీ ప్రకటిస్తారని న్యాయస్థానం తెలియజేసింది. అయితే అనుకున్న తేదీలో శిక్షను ఖరారు చేయకపోవడం ఆ చేతిలో దోషులకు సంబంధించి వాదన విన్న న్యాయస్థానం మరుసటి రోజు బాధితులకు సంబంధించిన వాదన కూడా పరిధిలోకి తీసుకోవడం జరిగింది. దీంతో 29 న తీర్పు ఖచ్చితంగా వస్తుందని ఎదురుచూడడం జరిగింది. చివరకు న్యాయస్థానం గురువారం దోషులకు సంబంధించిన తుది తీర్పును వెలుగరుస్తూ కేసులో ప్రత్యక్షంగా పాల్గొని హత్య చేసిన ఐదు మందికి ఉరిశిక్ష వేస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా దోషులకు సంబంధించిన తీర్పుపై వారికి సంబంధించిన న్యాయవాది తీర్పుపై హైకోర్టుకు వెళ్లనున్నట్లు తెలిపారు. సంచలనమైన తీర్పుతో జిల్లాతో పాటు రాష్ట్రంలో కూడా ఈ ఉరిశిక్ష చర్చినియాంసంగా మారింది. బాధిత కుటుంబ సభ్యులు ఏమో అన్యాయంపై న్యాయం గెలిచిందని న్యాయస్థానాన్ని ఎవరు మోసం చేయలేరని న్యాయదేవత కళ్ళు తెరిచి న్యాయమైన తీర్పును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కటారి అనురాధ దంపతుల కోడలు చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ తన అత్తమామలను అత్యంత కిరాతకంగా మేయర్ కార్యాలయంలోని హత్య చేసిన వారికి న్యాయపరమైన శిక్ష విధించడం కామ స్వాగతిస్తున్నామన్నారు. విచక్షణారహితంగా కరుడుగట్టిన రాక్షసుల హత్యకు పాల్పడిన వారికి న్యాయస్థానం విధించిన ఉరిశిక్ష తో న్యాయం గెలిచిందని 10 సంవత్సరాలుగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఇప్పుడే తన అత్తమామలైన కటారి అనురాధ కటారి మోహన్లా ఆత్మ శాంతి కలుగుతుందని అన్నారు. అలాగే తమకు జరిగిన అన్యాయానికి తమ వెంట ఉండి నడిచి తమకు సహాయ సహకారాలు అందించిన తమ కుటుంబ సభ్యులకు అత్యంత ముఖ్యంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వారితోపాటు పోలీసు యంత్రాంగానికి, శ్రేయోభిలాషులకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో కటారి అనురాధ మోహన్లా పెద్ద తనయురాలు లావణ్య, ఆమె భర్త కిరణ్, మాజీ కార్పొరేటర్ కంద లతోపాటు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోండి

**– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు**

**కుప్పం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని ఉర్ల ఓపనపల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు అతిధిగా హాజరైన జిఎం రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్, ఉపాధి హామీ, మల్బరీ విభాగాలలో రైతులకు కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. గోకులం షెడ్లు ఇప్పటికే అర్హులందరికీ అందించామని దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని చెప్పారు. మార్కెట్ సదుపాయం కుప్పంలోనే ఉందని రైతులు తాము పండించిన పంటలను సులభంగా మార్కెటుకు తరలించి అమ్ముకునే విధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మార్కెట్ యార్డులో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు బయట ప్రాంతాల ధరలు తెలుసుకొని అవగాహన తెచ్చుకునే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.రైతులు ఏ సమస్య వచ్చినా తమ పాలకవర్గ సభ్యులు దృష్టికి తెస్తే పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా రైతులతో కలిసి చెట్లు నాటే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## ముగిసిన ఏఐ టీచర్స్ ఫ్యాకల్టీ ప్రోగ్రాం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీ డిఎస్టి క్యూరీ ఏఐ సెంటర్ ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ టీచర్స్ అనే అంశంపై రెండు రోజులు పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి తిరుపతి ఐఐటీ నుంచి ఏఆర్ సక్తియా నారాయణన్, డా.కలిదాస్ యేతురు చెన్నై విఐపి నుంచి డా.జి.సుగన్య, డా.భవాని కుమార్ యెల్లప్రగడ, హాజరై ప్రొఫెసర్ పి.వెంకట కృష్ణ, డా.సి.వాణి సహకారంతో తమ విలువైన ప్రసంగాలను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా బోధన పరిశోధనలో మేధస్సు ఏఐ పై పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిపాదించారు. ఇందులో విభిన్న విభాగాల అధ్యాపకులు పాల్గొని వివిధ ఏఐ టూల్స్ గురించి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యలో జనరేటివ్ ఏఐ వినియోగం పై ప్రత్యక్ష శిక్షణ, సాధనలకు ఉపయోగించే పాఠ్య ప్రణాళిక తయారీ, ప్లాట్ ఫారంల ద్వారా క్విజ్ ల రూపకల్పన, విద్య రూపకల్పన కోసం కాన్వ ముఖ్య ఫ్యూచర్ల అన్వేషణ గురించి తెలియజేశారు.

## సమగ్ర శిక్షాకు అద్భుత సేవలు అందించారు : ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** సమగ్ర శిక్షకు జె మధుసూదన్ రావు టి యమ్ వెంకటరమణ అద్భుత సేవలు అందించారని ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ తెలిపారు. శుక్రవారం సమగ్ర శిక్షా చిత్తూరు కార్యాలయం నందు ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా చిత్తూరు ఇంజనీరింగ్ విభాగంలో బదిలీ పొందుతున్న జె మధుసూదన్ రావు టి యమ్ వెంకటరమణకి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్‌కి సన్మానం నిర్వహించడం జరిగినది. జే మధుసూదన్ రావు సమగ్ర శిక్ష నందు గత తొమ్మిది సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగం నందు ఈ ఈ గా బాధ్యతలు నిర్వహించారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి బదిలీపై వెళుతున్నారు. వెంకటరమణ గత 24 సంవత్సరములుగా సమగ్ర శిక్ష నందు ఏఈ బాధ్యతలు న నిర్వహించారు. ప్రస్తుతం అతను తన మాతృ సంస్థ ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి కి బదిలీపై వెళుతున్నారు. సమగ్ర శిక్షా ఏపిసి మద్దిపట్ల వెంకటరమణ మాట్లాడుతూ మధుసూదన్ రావు వెంకటరమణ సమయపాలన పాటించడం సకాలంలో పనులు పూర్తి చేయడంలో ముందుండేవారని అందరిని కలుపుకుపోతూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపేవారని తెలియజేశారు. మధుసూదన్ రావు మాట్లాడుతూ సిబ్బంది ఏపీసి జిల్లా విద్యాశాఖ సిబ్బంది ఉపాధ్యాయులందరూ తనకు ఎంతో సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకటరమణ నూతనంగా ఈ ఈ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సుధాకర్ కి సిబ్బంది సహక సహాయ సహకారాలు అందించి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పందించిన మండల అధికారులు ప్రజా ప్రతినిధులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారు పాల్యం మండలం, తగ్గు వారి పల్లి గ్రామపంచాయతీ కి సంబంధించిన ఎం బిటీ రోడ్డు ప్రక్కన నిరుపయోగముగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ప్రభుత్వ కార్యాలయాలు స్కూల్స్, లేడీస్ హాస్టల్, ఫారెస్ట్ నర్సరీ, ఆశా వర్కర్లు కార్యాలయం, పెన్షన్ భవనం తదితర కార్యాలయాలకు సంబంధించిన దారి పోవుటకు రావడానికి దారి ఇరువైపులా ముండ్ల కంపలతో పీచు మొక్కలతో పొదలగా అల్లకపోయిన, పాములు పురుగులతో రాత్రివేళ నందు చాలా భయభ్రాంతులకు గురి అవుతున్న గ్రామస్తులు, లేడీస్ హాస్టల్ బాలికలు విద్యార్థులు, స్కూల్ పిల్లలు చాలా భయపడుతూ ఉండే రీ పలు పర్యాయాలు పత్రిక వార్తలు నందు వచ్చినవి స్వయముగా అధికారులకు తెలియ చేసినారు కావున శుక్రవారం జెసిబి తో దారికి ఇరువైపులా ఉన్న చెట్టును కంపలను పొదలను తొలగించి రావటానికి పోవటానికి గ్రామస్తులకు స్కూలు పిల్లలకు లేడీస్ హాస్టల్ బాలికలకు కార్యాలయంకు ఇబ్బంది కలగకుండా జెసిబి తో క్లీన్ చేసినారు ఈ కార్యక్రమం సర్పంచి వాణి ప్రియ, ఉప సర్పంచ్ లోకనాథ్ నాయుడు ఆధ్వర్యంలో మండల అధికారులు ఎంపీడీవో లు, ఎంఈఓ, కార్యదర్శి శేషు, హాస్టల్ వార్డెన్ గీత, గ్రామస్తులు, షబీర్, మహేష్, విజయ్ కుమార్, గిరి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## త్వరలో అన్ని సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు: ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్‌న్యూస్:** జిల్లాకే తమమానికమైన పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేసి త్వరలో 33 ఎకరాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచే గాక జిల్లా నుంచి పెద్ద ఎత్తున కూటమి శ్రేణులు హాజరయ్యారు. తొలుత మార్కెట్ యార్డ్ ఆవరణలోని ఎన్టీఆర్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలంటే మంచి మార్కెటింగ్ సదుపాయం అవసరమన్నారు. రైతుల పండించిన పంటలు సకాలంలో మార్కెటింగ్ చేసుకోగలిగితే మంచి ధరలను పొందవచ్చని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి మార్కెట్ను మరింతగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి తోడు సరిహద్దు రాష్ట్రాలతో ఇతర దేశాలకు ఇక్కడి ఉత్పత్తులు వెళ్లేలా కుప్పం నియోజకవర్గం వద్ద కార్గో సేవల ద్వారా రవాణా సదుపాయాన్ని సైతం చంద్రబాబు ప్రభుత్వం కల్పించనుందని వివరించారు. అంతకుముందు రాష్ట్ర హస్తకళల చైర్మన్, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, రైతులు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ పాలకవర్గం :** చైర్మన్ కే.రాజన్న, వైస్ చైర్మన్ పి. దిలీప్ కుమార్ డైరెక్టర్ లు ఆర్.శ్రావణి, ఆర్ .హేమలత, డి.వెంకటరమణ, జి.జయమ్మ, ఎం. శాంతమ్మ, డి.ప్రియ, డి.చంద్రమోహన్, జి.సోమశేఖర్, పి. మునిరత్నమ్మ, జీ.రఘు, కె.వి. రెడ్డప్ప, ఎస్. నదీమ్, బి.వెంకట రమణారెడ్డి, జే.వెంకట మునిరెడ్డి, వీ. రుద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి ఎన్‌సిసి సేవలు అభినందనీయం : కమిషనర్ మౌర్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సమాజాభివృద్ధికి ఎన్.సి.సి క్యాడెట్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం తారకరామా స్టేడియంలో ఎన్సిసి యూనిట్ తిరుపతి ఆధ్వర్యంలో ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను పట్టుకుని దేశ పటాన్ని రూపొందిస్తూ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మౌర్య భారతదేశ చిత్రపటం ఆకారంలో నిల్చొని ఎన్సిసి విద్యార్థులతో కలిసి దేశ ఐక్యతను చాటుతూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ భారతదేశ తొలి ఉప ప్రధాని ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్సిసి తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతేందర్ దహియా మాట్లాడుతూ దేశంలోని ఎన్సిసి క్యాడెట్లు, యువత ఉక్కు సంకల్పం ప్రతి పంపించే క్రమశిక్షణ కలిగిన వారిని తెలియజేశారు. జాతీయ సమైక్యతభివృద్ధిపై దృష్టి సారించి సమాజాలకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి ఎన్సిసి అధికారులు, కళాశాలలు, పాఠశాలల ఎన్సిసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేగంగా బైపాస్ రోడ్డు పనులు వేగవంతం చేయండి : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక పరిధిలో కట్టమంచి – సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ సాంబయ్య కండ్రిగ వద్ద రోడ్డు పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. రోడ్డుకి ఇరువైపులా కరెంటు స్తంభాలను తొలగించాలని, రోడ్డు విస్తరణకు అనుగుణంగా ఆక్రమణల తొలగింపు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.





రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీనగర్ కాలనీ వాసులు కలెక్టర్ ను కలిసి కాలనీలో కాలువలు నిర్మించాలని కోరారు. కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 41 మందికి
## రూ. 4.1 లక్షల జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డి.ఎస్.పి. రామకృష్ణ ఆచారి పర్యవేక్షణలో తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా విస్తృతంగా "డ్రంక్ అండ్ డ్రైవ్" ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో భాగంగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన డ్రైవర్లపై 41 కేసులు, అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగించే 12 కేసులు నమోదు చేయడం జరిగింది. తదనంతరం, తిరుపతి 3వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి సంధ్యారాణి పై కేసులను విచారించి,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 41 మంది వాహనదారులందరికీ రూ.10,000 చొప్పున మొత్తం రూ.4,10,000 జరిమానా,విధించారు.అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 12 మందికి ఒక్కరికీ రూ.500 చొప్పున మొత్తం రూ.6,000 జరిమానా విధించారు.తిరుపతి ట్రాఫిక్ పోలీసులు ప్రజల ప్రాణ భద్రతకే ప్రాధాన్యతనిస్తూ, ఇటువంటి తనిఖీలను నిరంతరాయంగా కొనసాగిస్తారని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధం. ఇది కేవలం మీ ప్రాణానికే కాదు, ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం. ప్రతి డ్రైవర్ బాధ్యతగా నడుచుకొని, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని. పేర్కొన్నారు.

## ఎస్పీడీసీఎల్ సిఎండికి సత్కారం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్ ను శుక్రవారం 1104 యూనియన్ తరపున ఏపీ ఎస్పీడీసీఎల్ డిస్కం సెక్రటరీ వి. దేవేందర్ రెడ్డి యూనియన్ నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎండీని శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల ట్రాన్స్కో ఇచ్చిన టిఓఓ లను అడాప్ట్ చేసి ఎస్ఓఓ లు ఇవ్వడానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని సీఎండి ని కోరారు. కార్యక్రమంలో డిస్కం ప్రెసిడెంట్ రమణ,వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్ ఖాన్, సలహాదారు,మాజీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్,అనంతపురం,కర్నూలు, నెల్లూరు,తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ సర్కిల్ రీజియన్ ల అధ్యక్ష కార్యదర్శులు,తిరుపతి రీజియన్ ల అధ్యక్ష కార్యదర్శులు,తిరుపతి రూరల్, చిత్తూరు,పుత్తూరు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు,డిస్కం కార్యవర్గ సభ్యులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా యూరియా పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా యూరియాను రైతులకు పంపిణీ చేస్తుందని బంగారమ్మ పేట పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు ఇరుగు వెంకట సుబ్బయ్య అన్నారు. మండలంలోని బంగారమ్మ గ్రామ పంచాయతీ నందు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు డా. నెలవల విజయ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియాను అందిస్తున్నమన్నారు.పంచాయతీ లో మొదటి విడుతా గా యూరియా ను సకాలంలో అందించామన్నారు.మొదటి విడుతలో పంచాయతీ లో ఎవరైన రైతులు తీసుకోలేని వాళ్ళు ఉంటే వెంటనే సచివాలయ సిబ్బంది ని సంప్రదించలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్యంరాజు,వి.ఏ. ఏ లు శ్రీధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ కిషోర్,రైతులు ఉన్నారు.



## దేవస్థానం చైర్మన్ కొట్టే సాయికి సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిని మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి వి అమర్ నాథ్ అభినందనలు తెలియజేశారు. దేవస్థానం చైర్మన్ చాంబర్ లో అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గరికపాటి చంద్ర శేఖర్ బాబు, నవీన్ రాయల్, మహేష్ పాల్గొన్నారు.



## ప్లేఫీల్డ్ బ్యాడ్మింటన్ కోర్టును ఆవిష్కరించిన ట్రైనీ కలెక్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్,మంగళంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లేన్(మంగళం ట్రెండ్స్) ను శుక్రవారం తిరుపతి జిల్లా ట్రైనీ కలెక్టర్ సుభాష్ రఘునా వంశి సందర్శించి పిఎంశ్రీ క్రీడా మైదానాల అభివృద్ధిలో భాగంగా నిర్మించిన బాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఓ సురేష్, తిరుపతి అర్బన్ మండలం ఎంఈఓ భాస్కర్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ బడిలోనే చదివి ఈ స్థాయికి ఎదిగానని,మీరు కూడా నిరంతరం మంచి మార్కులు సాధించే దిశలో కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం గత సంవత్సరములో క్రీడలలో రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.గత సంవత్సరం బేస్ బాల్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న రమ్య, తౌఫిక్, అజిత్, జాతీయ జూడో



పోటీలలో పాల్గొన్న భావనను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలతోపాటు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, రామచంద్రయ్య, వసుంధర,జీవరత్న, హిమ బిందు, పిడిలు సాంబశివరావు, సురేష్, రూపలత సిఆర్పి వేణు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించండి : జడ్పీ సీఈఓ



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టిక ఆహారాన్ని ఆనందించాలని జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్ నాయుడు అన్నారు. శుక్రవారం పెనుమూరు మండలంలోని రామకృష్ణాపురం, ఉగ్రాణం పల్లి పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మరణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలని అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే కేంద్రాలకు తమ పరిధిలో ఉన్న గర్భవతులు బాలింతలకు పౌష్టిక ఆహారాలను అందించడమే కాకుండా, గర్భవతుల ఆరోగ్యాలపై ఎప్పటికప్పుడు నివేదికలను వైద్యాధికారులు తెలియజేస్తూ ఉండాలన్నారు. అంగ న్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాలతో పిల్లలు ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ మూలం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ మూల స్తంభమని మహిళా వర్సిటీ ఎన్సిసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐవి లలిత కుమారి అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మహిళా వర్సిటీ ఎన్సిసి సెల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా సర్దార్ 150 యూనిటీ మార్చ్‌ను నిర్వహించి జాతీయ ఐక్యత కోసం ప్రతిజ్ఞ చేశారు. ఇందులో ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిత డాక్టర్ హైమావతి, అధ్యాపకులు ఎం రాంబాబు, బాలాజీ, వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలు చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీలకు చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని రామచంద్రపురం మండల తాసిల్దార్ మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం కుప్పం బాదురు ఎస్టి కాలనీలో సివిల్ రైట్స్ – డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల హక్కుల పరిరక్షణ సామాజిక సమానత్వం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ మార్కొండ నాయుడు, కుప్పం భాదూరు వైద్య అధికారి తేజస్విరి, అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, ఏపీవో సుజాత గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో ఘనంగా యజ్ఞవల్క్య జయంతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంకు అనుబంధంగా నడిచే వేద పాఠశాలలో యజ్ఞవల్క్య మహర్షి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.



ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆ వేడకల్లో పాల్గొని వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితులంతా ఏకమై నిర్వహించే ఆ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో పూర్తి చేశారు. కార్యక్రమంలో యజ్ఞవల్క్య మహర్షి భావచిత్రాన్ని పల్లకీలో పెట్టి పూజాదికాలతో పాటు యజ్ఞహోమాలను నిర్వహించారు. అనంతరం వేద పాఠశాలలోని వేద విద్యార్థులు అందరికీ యజ్ఞవల్క్య మహర్షి గురించి అర్థమయ్యేలా వివరించారు.

# శీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి సేవలో రాజేష్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని రెంటాల చేనులో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి సేవలో శుక్రవారం సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త నూక తోటి రాజేష్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి, వెదురుకుప్పం మండలం మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ రెడ్డి,రాష్ట్ర ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, వెదురు కుప్పం మండలం ఆర్టిఐ విభాగం మండల అధ్యక్షుడు పూల అనిల్ రెడ్డి, వైసీపీ నాయకులు యుగంధర్ రెడ్డి, గోవిందు రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, చిట్టిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడులో స్పెషల్ ఆఫీసర్ చిన్న రెడ్డయ్య సమీక్ష



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తొట్టంబేడు మండల స్పెషల్ ఆఫీసర్ చిన్నరెడ్డెయ్య విచ్చేశారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాను వర్షాభావ ప్రభావ పరితులపై శాఖలు వారీగా చర్చించారు. తరువాత వర్షపు నీరు ప్రవాహం వల్ల కంచనపల్లి హరిజనవాడ దగ్గర గండి పడ్డ ఆర్, బి రోడ్డులను ఎంపిడిఓ పి. సురేంద్రనాథ్ తో కలసి పరిశీలించారు. ఈ సమావేశంలో తాశీలధారు భారతి డిప్యూటీ ఎంపిడిఓ గిరిధర్ మండలంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# రేపు కార్తీక మాస వనవిహారం... తిరుపతి ఆర్యవైశ్య సంఘం పిలుపు

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** రేపటి రోజు ఆదివారం (నవంబర్ 2) తిరుపతి ఆర్యవైశ్యుల కార్తీక సంధ్య అకాడమీ ఆధ్వర్యంలో కార్తీకమాస వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి సమీపంలోని ముక్కోటి శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయం పక్కనున్న శ్రీ నారాయణి గార్డెన్స్ నందు"కార్తీక మాస వనవిహార"కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్తీక సంధ్య అకాడమీ గౌరవ అధ్యక్షుడు,తిరుపతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు కార్యక్రమానికి చెందిన ఆహ్వాన పత్రికను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ముక్కోటి నందు ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముందుగా ఉదయం 9 గంటలకు నెల్లిచెట్టు పూజ, అల్పాహారం, అనంతరం 10-30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు,11-30 గంటలకు పిల్లలకు ఆటల పోటీలు,మధ్యాహ్నం 1 గంటకు"వనవిందు భోజనం"ఉంటుందన్నారు.అనంతరం 2-30 గంటలకు ఆటల పోటీలు, సాయంత్రం 4-30 గంటలకు అల్పాహార తేనీటి విందు, 5 గంటలకు ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. అలాగే లక్కీ డ్రా తీసినప్పుడు ఉన్నవారిలో ఒక జంటకు గోల్డ్ కాయిన్,ఒక జంటకు సిల్వర్ కాయిన్ ఇస్తామని,అదేవిధంగా రెండు గంటలకు అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం కల్పిస్తామన్నారు. కావున తిరుపతి,పరిసర ప్రాంతాల ఆర్యవైశ్యులు తమ తమ కుటుంబాలతో వచ్చి ఆనందంలో పాలుపంచుకోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో కార్తీక సంధ్య అకాడమీ మాజీ అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాసులు,ప్రస్తుత అధ్యక్షుడు కొండపల్లి సురేష్,కార్యదర్శి సూరే శ్యామ్ సుందర్,కోశాధికారి చేపూరి మధుసూదన్ రావు, సుకుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ స్థలంపై కన్నేశారన్నది అవాస్తవం... 36వ వార్డు జనసేన నాయకుల వివరణ




**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యుడికి సన్నిహితంగా ఉండే ఓ కార్పొరేషన్ స్థలంపై కన్నేశాడని శుక్రవారం ఓ పత్రికలో వార్త ప్రచురితమైంది.కానీ అది అవాస్తవమని 36 వ వార్డుకు చెందిన జనసేన నాయకుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్,36వ వార్డు కార్పొరేటర్ కుడితి సుబ్రహ్మణ్యంలు స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ స్థలాన్ని ఎవరూ కబ్జా చేయలేదని, ఆ స్థలానికి ఆనుకుని ఉన్న ఇల్లు శిథిలావస్థలో ఉన్నందున ప్రాణ నష్టం జరగకూడదని భావించిన ప్రభుత్వ సచివాలయం అధికారుల ఆధ్వర్యంలో ఆ ఇంటిని కూల్చివేసి చదును చేయడం జరిగిందన్నారు. అజాత శత్రువుగా ఉంటూ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగే తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులుపై నిందలు మోపడం తగదన్నారు. ప్రతి చిన్న విషయానికి ఎమ్మెల్యే పేరును ప్రస్తావనలోకి తీసుకురావడం సబబు కాదన్నారు.గతంలో కుడితి సుబ్రమణ్యం కౌన్సిలర్ గా పనిచేసినప్పుడు ఈ స్థలాన్ని కబ్జా కాకుండా ప్రహరీని నిర్మించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆఖరుగా వారు మాట్లాడుతూ ఆ స్థలం కబ్జాకు గురికాలేదని గిట్టని వారు చేసే దుష్ప్రచారం తప్ప మరొకటి కాదన్నారు. సమావేశంలో 36వ వార్డు జనసేన నాయకులు బెల్లంకొండ సురేష్, ఆముదాల వెంకటేష్, తోట జయంతి,చందన తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను విపత్తు సేవల్లో చంద్రబాబు

**– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌ను వణికించిన మొంథా తుఫాను విలయతాండవం చేస్తున్న సమయంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం బాధితులకు ఆప్తమిత్రుడిగా నిలిచారు. ముందస్తు చర్యలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించి, తక్షణ సహాయం అందించారు. అర్ధరాత్రి 12:20 గంటలకు ఆర్టిజిఎస్ నుంచి ఇంటికి వెళ్లినా, ఉదయానికి మళ్లీ టెలీకాన్ఫరెన్స్లో ప్రతి జిల్లా కలెక్టర్లు, అధికారులతో రియల్ టైమ్ మానిటరింగ్ చేశారు. ఇది నిజమైన "24/7 లీడర్ షిప్"కు నిదర్శనం. చంద్రబాబు నేతృత్వంలోని "టీమ్ ఆంధ్ర" అహర్నిశలు శ్రమించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించింది అని పాత్రికేయులతో మాట్లాడుతూ టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు గౌనివారి శ్రీనివాసులు అన్నారు. జగన్. ప్రతికను, మీడియాను అడ్డు పెట్టుకొని సీఎం చంద్రబాబుపై విషం చిమ్ముతున్నారు. విపత్తు సమయంలో మానవత్వం ఉన్నవారు ప్రజలకు సాయం చేస్తారు కానీ జగన్ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విషరాజకీయాలు ఆడుతున్నారు. విజయవాడ వరదలపై, నేడు మొంథా తుఫానుపై చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. లక్షల కోట్ల ఆస్తి ఉన్న జగన్ రెడ్డి బాధితులకు సాయం చేయక పోగా, కంటిమీద కునుకు లేకుండా ప్రజల్ని ఆదుకుంటున్న చంద్రబాబు, లోకేష్పై విషం కక్కుతున్నారు. తన పార్టీ నేతలే జగన్కు కనీస బాధ్యత లేదని, బెంగళూరులో ఉన్నారని దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.

# మోటార్ బైకును ఢీకొన్న లారీ : ఇద్దరికి గాయాలు

**తడ, మేజర్‌న్యూస్ :** చేనుగుంట గ్రామం డాబావద్ద జాతీయ రహదారిపై సూళ్లూరుపేట నుండి తడకు వెళుతున్న మోటార్ సైకిల్ ను లారీ ఢీకొన్నది మోటార్ బైక్ పై వెళుతున్న వెంకటేశ్వర్లు (42) సంధ్య (14)అనే ఇద్దరికీ గాయాలయ్యాయి గాయపడిన ఇద్దరిని శ్రీ సిటీ లో ఉన్న హాస్పిటల్ కి అంబులెన్స్ సహాయంతో తరలించి ప్రథమ చికిత్స చేయించారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండప నాయుడు తెలిపారు.





# స్థానిక ఎన్నికలు వన్ సైడ్‌గా అయ్యే విధంగా అందరూ పని చేయాలి

**– ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాబోవు స్థానిక ఎన్నికలలో సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి వన్‌సైడ్‌గా అయ్యే విధంగా అందరూ పని చేయాలని ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ అధ్యక్షతన మండల పరిధిలోని గరిగచినేపల్లి పంచాయతి సమన్వయ కమిటి సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ హజురయ్యారు. ఆయన మాట్లాడుతూ "రాబోయే స్థానిక ఎన్నికలకు, అభ్యర్థుల ప్రకటనకు ముందు, మెజారిటీ పంచాయతీ సమన్వయకమిటీ సభ్యుల అభిప్రాయాలు, వారి తీర్మానాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, పంచాయతీ సమన్వయ కమిటీ తీర్మానం మేరకే తుది నిర్ణయం వుంటుందని, పంచాయతీ సమన్వయ కమిటి చాలా కీలకం అని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్ మాట్లాడుతూ అందరూ సమన్వ యంతో ముందుకెళ్లాలని కోరారు.టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు వన్ సైడ్ గా జరగాలని ఆ విధంగా అందరూ పని చేయాలని తెలిపారు.అ ఈ కార్యక్రమంలో కడా సభ్యు లు రామచంద్ర, రెస్కో డైరెక్టర్ మురళి, క్లష్టర్ ఇన్చార్జి,హైదర్ వలి, జెకె.సంతోష్, మణి, బగిడి వెంకటేష్, కనకరాజు,స్థానిక యూనిట్ ఇన్చార్జి చంద్ర, పార్టీ అధ్యక్షులు నరసింహులు, డీలర్ వెంకటేష్, పుల్లయ్య, శ్రీనివాసులు, బూత్ ఇన్చార్జిలు శశి, తిరుపతి పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి కమిటీ మెంబర్ కన్నయ్య యాదవ్ మృతి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నరసింగాపురం గ్రామానికి చెందిన చంద్రగిరి రైల్వే స్టేషన్ అభి వృద్ధి కమిటీ మెంబర్ కన్నయ్య యాదవ్ గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈయన రైల్వేలో పని చేసి రిటైరయ్యారు. ఈయనను చంద్రగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ మెంబర్ గా నియమితులైన కన్నయ్య చంద్రగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. బీజేపీ నాయ కులు, కమిటీ సభ్యులు నరేష్ కుమార్ నాయుడు, జమ్మాల ధర్మవేణి, దొరస్వా మిలు ఆయన మృత దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

## చిగురువాడ పంచాయతీలో శానిటేషన్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో అధికారుల సూచనల మేరకు గ్రామ సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి సహకారం తో చిగురు వాడ గ్రామంలో, శానిటేషన్, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ సెక్రటరీ లక్ష్మిదేవి శుక్రవారం చేపట్టారు. వారం రోజులుగా కురిసిన భారీ వర్షానికి విష జ్వరాలు రాకుండా గ్రామంలోని శానిటేషన్ పనులు అలాగే జెసీబీలతో రోడ్లు కు ఇరువైపులా పూర్తిగా శుభ్రం చేయించారు అలాగే స్వర్ణముఖి నదిలో వరద నీరు ప్రవాహం పెరగడంతో సూచిక బ్యానర్‌లు ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్ళకూడదు అని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మనమంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ముందుకు సాగాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దినోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశం సమష్టిగా ఉండడానికి పాటుబడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ అట్ 150 పాదయాత్ర విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు అందరి చేత ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనుంజయ రెడ్డి రాష్ట్రీయ ఏకతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, లతా, సుబ్బారావు, రఘురాం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్సీపురంలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఆర్సి పురంలో తిరుపతి ఎస్పీ ఎల్, సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని, దేశ మొట్ట మొదటి హోం మంత్రి, ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, ఐక్యతా పరుగు, ప్రతిజ్ఞ, కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హోంమంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని ఎస్సై భక్తవత్సలం కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఎస్సై భక్తవత్సలం పోలీస్ సిబ్బందిలో ఐక్యతాభావం పెంపొందేలా పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ప్రజలు అందరిచే ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద మానవ హారంగా నిలబడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సి రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ యుగంధర్, వెంకటేష్, మహేష్, రాజేష్, బాబు, ధనుంజయులు, స్థానిక యువత, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

**– కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌కు నేదురుమల్లి వినతిపత్రం**



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి వైస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కలిశారు. పాలనా సౌలభ్యంతోపాటు భౌగోళిక, సాంస్కృతిక అనుబంధం ప్రాతిపదికగా తీసుకొని వెంకటగిరి అర్బన్, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ విద్య, వైద్య మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు వెనుకబడి ఉన్న వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను జిల్లా కలెక్టర్‌కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వెంకటగిరి ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అంశం ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత వైఎస్ఆర్సిపి నిర్వర్తించినట్లు తెలియజేశారు

## కాపు సంఘం ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**నగరి, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ బాధితులకు కాపు సంఘం ఆధ్వర్యంలో నగరి నియోజవర్గం కాపు సంఘం అధ్యక్షుడు ఎంవి బాబు నిత్యవసర సరుకులు అందజేశారు. నగరి మున్సిపాలిటీలోని కీళ్లపట్టు ఆంజనేయ స్వామి గుట్ట, టి ఆర్ కండ్రిగ ఇందిరమ్మ లేఔట్ లోని బాధితులకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. బాధితులు తమ సమస్యలను వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప వేలు జగదీష్ గాంధీ శేఖర్ మనీ మల్లికార్జున్ అరుల్ ముత్తు మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో రన్ ఫర్ యూనిటీ



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి డివిజనల్ పోలీస్ అధికారి నరసింహమూర్తి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎస్‌పి మాట్లాడుతూ భారతీయులకు ఆదర్శప్రాయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత కోసం ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పోలీసు శాఖ చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నాగార్జున రెడ్డి, తొట్టంబేడు సిఐ తిమ్మయ్య, శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ఎస్సైలు పోలీసు సిబ్బంది, న్యాయవాదులు, కళాశాల బోధకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ యువత పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తలి మండలి కర్తవ్యం పూర్వజన్మ సుకృతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సహనం, నిజాయితీ, ఇంద్రియ నిగ్రహం వంటి అత్యుత్తమ గుణాలను కలిగి ఉండి, మానవ సమాజాన్ని నైతికత, ధర్మ మార్గంలో నడిపించడానికి నిర్వర్తించే ధర్మ కర్తవ్యం పూర్వజన్మ సుకృతం అని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ శివాలయాలలో ఒకటిగా భక్తుల చేత పూజలు అందుకుంటూ, వాయులింగేశ్వరుడిగా పిలువబడే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క ధర్మకర్తలు మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొట్టే సాయి ప్రసాద్‌ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శ నానికి వచ్చే భక్తులు సేవే మొదటి ప్రాధాన్యతగా పరిగణనలోకి తీసు కొని, ధర్మాన్ని అనుసరించి ఆలయ విశిష్టతను నలుదిశలా వ్యాప్తి చేయ డానికి ధర్మకర్తల మండలి సమిష్టిగా ముందుకు వెళ్ళాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు డైరెక్టర్ కొట్టే అనిల్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సంజాకుల మురళీకృష్ణ, రమేష్,హరి, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, భాస్కర్, మణి, సుబ్బు, దుర్గ, సులేమాన్, కళాసృష్టి సంస్థ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, చిన్ని, సుజాత, రవి, దొరస్వామి, హస్త కళాకారులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి : డీఎస్పీ చెంచు బాబు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పోలీసు అమరుల చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం నాయుడుపేటలోని పాతబస్టాండ్ సెంటర్ వద్ద నుంచి సీఎస్ తేజ సెంటర్ వరకు డీఎస్పీ చెంచుబాబు సారథ్యంలో 2కె రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేసి అనంతరం 2 కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2కె రన్‌లో విద్యార్థులు, పోలీస్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది ఉత్సాంగా పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులతో పాటు 2కె రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ క్రమంలో డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవన్ని ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం పనిచేస్తూ, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్, వ్యాయామం, యోగా ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. అనంతరం 2కె రన్ లో అందరితో పాటుగా పాల్గొన్న మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ సీఐలు బాబి, సంఘమేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఎంఈఓ బాణాల మునిరత్నం, ఎస్ఐ ఆదిలక్ష్మి, ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్, పీఎస్ఐ భానుప్రసన్న, పోలీస్ సిబ్బంది,పట్టణ యువత, విద్యార్థులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఐక్యత నినాదంతో విద్యార్థుల ర్యాలీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. ఈ సంద ర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఐక్యత, సమగ్రత, దేశభక్తి విలువలను వివరిస్తూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సంస్థానాలను ఏకం చేసి దేశ సమగ్రతకు అహర్నిశలు కృషి చేశారని ఈ ఐక్యత భావాన్ని ప్రతి ఒక్కరు పెంపొం దించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఐక్యత ప్రమాణం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి. సుధారాణి, కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, కుప్పం సర్కిల్ ఇన్స్పెక్టర్లు శంకరయ్య, మల్లేష్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్‌లు వారి బృందం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యను పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమైక్య భారత నిర్మాత సర్దార్ పటేల్



**గుడిపాల,మేజర్ న్యూస్:** స్థానిక సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ మాట్లాడుతూ సమైక్య భారత నిర్మాత సర్దార్ పటేల్ అన్నారు. ఆధునిక భారతదేశ అని నిర్మించిన మహా నాయకుడు అన్నారు. దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిది. బ్రిటిష్ పాలకులకుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసిన ఘనత ఉక్కు మనిషిది అన్నారు. విద్యార్థులు, నేటి సమాజం పటేల్ కలలు కన్న సురాజన్ సాధించడానికి సమ్మిళిత భారతాన్ని నిర్మించడానికి ఐక్యత స్ఫూర్తితో కృషి చేయాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు దేశ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, ప్రిన్సిపాల్ రామచంద్ర, ఎన్సిసి కేర్ టేకర్ అధికారి హేమంత్ కుమార్, అధ్యాపకులు మీనా కుమారి ,రేవతి ,గాయత్రి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిష్ శేఖర్ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణం ఎస్టి కాలనీకీ చెందిన తెలుగుదేశం పార్టీ 14వ వార్డు అధ్యక్షులు డిష్ శేఖర్ కుటుంబీకులను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. శేఖర్ తల్లి శాంతమ్మ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఆయన పట్టణ టీడీపీ నాయకులతో కలసి వెళ్ళి ఆమె భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు కుట్టీ, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, క్రిష్ణ మూర్తి, బీ ఆర్ సి కుమార్,మదన్, చిన్నీ, శ్రీనివాసులు, సుబ్బు, నదీం తదితరులున్నారు.

## అధిక వర్షాలతో వరి పొలాలను కాపాడుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అధిక వర్షాలతో రైతులు వరి పొలాలను కొన్ని మెలకువలను పాటించి కాపాడుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. చిత్తూరు జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల పంటల పరిస్థితిని పరిశీలించుటకు వ్యవసాయ పరిశోధన స్థానం, పెరుమాళ్ళపల్లిశాస్త్రవేత్తలు, జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు, (డాట్ సెంటర్), కోఆర్డినేటర్ డా. ఏ రామకృష్ణా రావు, డా.సరళ, డా.వజంత, మండల వ్యవసాయ అధికారి, వెదురు కుప్పం, వనిత, రైతు సేవ కేంద్రాలు వీ.ఎస్.ఎ, కె .నరేష్ సంయుక్తంగా కలిసి వెదురు కుప్పంమండలం లోని 'రెంటాల చేను' 'చెంచు గుడి' 'వావిళ్ళ చేను' గ్రామాలలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను శుక్రవారం సందర్శించారు. ప్రస్తుతం వరి పొలాలు పంట కోతకు సిద్ధంగా ఉన్నాయన్నారు. వరి పొలం కోతకు సిద్ధంగా ఉన్న మూడు గ్రామాలలో 14 ఎకరాల లో ఇటీవల కురిసిన వర్షాలకు వరి కంకులు పడిపోయి నట్లు గమనించడం జరిగిందన్నారు. అధిక వర్షాల వల్ల వరి కంకులు కింద పడిపోయి మొలకలు రావడం గుర్తించారు. అధిక వర్షాలకు వరి పంట నష్టపోకుండా కింది జాగ్రత్తలను పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

**అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులందరూ లబ్ది పొందాలనేదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం**

**ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతుల నుండి అంది తహాశీల్దార్ లాగిన్‌లలో ఉన్న వెబ్‌ల్యాండ్ కరెక్షన్ పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నందు అన్నదాత సుఖీభవ పథకంకు సంబందించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ పెండింగ్ ప్రక్రియపై డిఆర్‌ఓ నరసింహులతో కలిసి ఆర్‌డిఓలు, తహాశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, విఆర్‌ఓలు, విఎలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు అంది ప్రస్తుతం తహాశీల్దార్ లాగిన్ నందు పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతుల ఈకేవైసి పెండింగ్, ఆదార్‌నెంబర్ బ్యాంకు ఖాతులకు లింక్ కాక పోవడం, మ్యుటేషన్, రాంగ్ ఆధార వంటి సమస్యలు వలన జిల్లాలో ఇప్పటివరకు 57,096 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఈ పెండింగ్ వల్ల అర్హత కలిగిన రైతులకు నగదు జమ కాలేదని తెలిపారు. తాసిల్దార్ లాగిన్‌లో వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ చేయాల్సి ఉంటుందని ఈ ప్రక్రియ రైతులు ఉచితంగా కరెక్షన్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై వీఆర్వోలు, విఏవోలు రైతులందరికీ పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నవంబర్ మాసంలో, మూడవ విడత జనవరి మాసంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జమ చేయనున్నదని అర్హత గల రైతులను గుర్తించి లబ్ది పొందేలా సంబందిత వ్యవసాయ అధికారులు చూడాలన్నారు. పెండింగ్ ప్రక్రియ పూర్తయితే ప్రతి రైతుకు నగదు జమ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎక్కువశాతం దరఖాస్తులు పెండింగ్ ఉన్న మండలాలలో సంబందిత మండలాల తహాశీల్దార్లు, విఆర్‌ఓలు, విఎఓలు పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వారం లోపు పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వెబ్‌ల్యాండ్ కరెక్షన్స్‌పై ఆర్‌డిఓలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ సంబంధించి వి.ఆర్.ఓ. లాగిన్ ప్రక్రియను పూర్తిచేయాలనీ తెలిపారు. ఈ పంట కు సంబందించిన సూపర్ చెక్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఎ పి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయితే పి.ఎం. కిసాన్ నగదు రైతుల ఖాతాలలో జమ అవ్తుందని సంబందిత వ్యవసాయ అధికారులు జిల్లాలోని రైతులందరినీ రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ అధికారినీ నాగవర్ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి మెట్టు వద్ద చిరుత సంచారం

**150వ మెట్టును దాటుతున్న చిరుత**

**కేకలు వేసిన భక్తులు.. భక్తులను గుంపులు గుంపులుగా పంపుతున్న టిటిడి అధికారులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శేషాచలం అడవుల్లో సమీపంలో చిరుత వ్యవహారం తరుచుగా జరుగుతుంది.





శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదిక విశ్వవిద్యాలయం తోపాటు తిరుపతి రూరల్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల చిరుత సంచారం చేయడం తెలిసింది అదే తరహాలో చంద్రగిరి మండలం శ్రీవారి మెట్టు మార్గంలో శుక్రవారం తెల్లవారి చిరుత సంచారం చేయడంతో తిరుమలకు మెట్లు మార్గము గుండా వన్తిరుమలకి వెళ్లే భక్తులు భయ బ్రాంతులతో కేకలు వేశారు. సులభ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. భక్తులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. చిరుత పులి అటవీ ప్రాంతంలోకి వెళ్ళిన పరిస్థితులను అడుగులను తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నత అధికారులు పరిశీలించారు.

**గుంపులు గుంపులుగా...** తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తిరుమలకు శ్రీవారి మెట్టు ద్వారా పెల్లి భక్తులను గుంపులు గుంపులుగా పంపుతున్నారు. వారిని నిలబెట్టి వారికి సమాచారం చెప్పి గుంపులు గుంపులుగా వెళ్లాలని టిటిడి అధికారులు భక్తులకు తెలుపుతున్నారు. భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తగిన భద్రత కల్పించాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు. చిన్నపిల్లలను జాగ్రత్తగా పెట్టుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తులకు తెలియజేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు, చిరుత శ్రీవారి మెట్టి మార్గంలో అనేకసార్లు సంచరించిన విషయం తెలిసింది. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తుల భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

## బాబు నగర్ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణానికి అతి సమీపంలో ఉన్న పేద సామాజిక వర్గం ఉన్న బాబు నగర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని కడపిడి వికాస్ పేర్కొన్నారు. శుక్రవారం బాబునగర్ కాలనీను సందర్శించి అక్కడున్న జనం నుంచి సమస్యలు విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుప్పం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగా బాబు నగర్ కూడా అన్ని రకాలుగా సదుపాయాలను కల్పించి అన్ని ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి దశలవారీగా పరిష్కరించనున్నట్లు వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ ఎస్ రాజ్ కుమార్, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,,మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , బూత్ ఇంచార్జ్ గౌరప్ప, లోకేష్, గణేష్, కృష్ణమూర్తి, స్థానిక ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఆయుధపూజ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ముందుగా వేద మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ పద్మావతి, వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈఓ సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 1985లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్టులో రూ.2300 కోట్లు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆరు నెలల్లో రూ.180 కోట్లు విరాళం అందించారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్న ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో దేశవ్యాప్తంగా టీటీడీ పరిధిలోని అన్ని ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. తిరుమలలో అన్న ప్రసాద కేంద్రంలో మరింత మంది సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా దేవాలయాల నిర్మాణంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5000 వేల ఆలయాలు నిర్మించేందుకు గత బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా రూ.10లక్షలు, రూ.15 లక్షలు, రూ.20లక్షలుగా మూడు రకాలుగా కేటాయించాలని నిర్ణయించామన్నారు. ఇందుకు సగటున ఒక ఆలయానికి రూ.15 లక్షల అంచనా వ్యయంతో మొత్తం రూ.750 కోట్లు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ ద్వారా ఆ స్థలాలను గుర్తించి ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. ఇందుకు మొదట విడతగా రూ.187 కోట్లు విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓలు రాజేంద్ర, శ్రీ సోమన్నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర కార్యాలయ సిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనల వెల్లువ

### – రామచంద్రపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఘన సత్కారం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. చంద్రగిరి నియోజక వర్గం పరిధిలోని పార్టీ నేతలు, యువకులు, విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా సత్కరిస్తున్నారు. అందులో భాగంగా తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు శుక్రవారం చేరుకుని రామచంద్రాపురం మండలనికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు నేతలు వచ్చి గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెట్టి భాను కుమార్ రెడ్డి, తిరుపతి విద్యా విభాగ ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, రామచంద్రాపురం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు గోపి చౌదరి, ఇరగం రెడ్డి, చిరంజీవి నాయుడు, కేశవులు రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం నారాయణ పాఠశాలలో ముగిసిన ఎంఓసి లెవెల్ - 2



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోనిపై బాటలో ఉన్న నారాయణ పాఠశాలలో శుక్రవారం మాస్టర్ ఓరియెంటెడ్ కాంటెస్ట్ లెవెల్ –2 కార్యక్రమం విజయవంతమైంధని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఎంఓసిలో భాగంగా విద్యార్థులు వారి సృజనాత్మకతతో ప్రతిభను కనబరిస్తూ వారి వారి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డీజీఎం కొండలరావు, చిత్తూరు జిల్లా ఏజీఎం అవధానం రవీంద్ర పని కుమార్, ఆర్ ఐ ప్రసాద్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కుమారి గౌతమి తదితరులు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఏ జి యం బాలకృష్ణ, ఎ ఓ నరేష్, బోధన.. బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతరత్న, భారత దేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయ సులో భారతదేశ తొలి మహిళా ప్రధానిగా, భారతరత్న పొందిన తొలి మహిళగా భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి ముఖ్యనేత, దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాలు పథకం అమలు చేసిన ఏకైక వ్యక్తి, బ్యాంకులను జాతీయ చేసి దేశ ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టిన గొప్ప నాయకురాలు, దేశంలో ఆనాడు ఉన్నటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం కనుగొన్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు,మహేష్, అరుణ్, సారధి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని అలాగే దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ఇందిరాగాంధీ జీవితం భారత దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టి పలు కీలకమైన నిర్ణయాలను తీసుకొని దేశ పురోగతికి పాటుపడ్డారని చెప్పారు. ఉక్కు మహిళగా ఆమె ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని వివరించారు. తన జీవితాన్ని తుది శ్వాస వరకు ప్రజాసేవలో గడుపుతానని చెప్పిన



మాటకు అనుగుణంగా ప్రధానిగా ఇందిరా గాంధీ పనిచేశారని దేశంలో పేదరికం లేకుండా చేయాలని గరీబి హఠావో నినాదంతో ముందుకు సాగారని అన్నారు. అలాగే భారతదేశ మొదటి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పనిచేశారని చెప్పారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ భారత దేశ సర్వతో ముఖాభివృద్ధిలో ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ, ఉక్కుమనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక భూమిక పోషించారని కొనియాడారు. వారిని స్మరించుకోవడంతో పాటుగా వారి ఆలోచనలను అర్థం చేసుకొని దేశ ప్రగతిలో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ మాట్లాడుతూ మహోన్నతుల జీవితాలు ఎప్పటికీ ఆదర్శప్రాయంగా ఉంటాయన్నారు. ప్రముఖంగా ఇందిరాగాంధీ జీవితం నేటి మహిళల్లోకానికి ఆదర్శమన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పరిష్కారం దిశగా ప్రయత్నించాలే తప్ప వెనుకడుగు వేయకూడదు వివరించారు. తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హసీనా బేగం, తిరుపతి నగర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, తిరుపతి నగర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.కృష్ణమూర్తి , తిరుపతి నగర్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, పిసిసి ఎస్సి విభాగం కార్యదర్శి బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతే దేశ భవితకు మార్గం మన జీవనధర్మ - విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నేడు జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్వేటి నగరంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని వేడుకగా జరుపుకొని సర్దార్ పటేల్ గారికి ఘన నివాళులు అర్పించారు .సర్దార్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ డైట్ ప్రిన్సిపాల్ చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ, దేశ విభజనానంతర పరిస్థితుల్లో సర్దార్ పటేల్ వాస్తవిక దృక్పథం దృఢత్వాలే భారత ఉపఖండం విచ్ఛిన్నం కాకుండా నిరోధించాయి. 560 పైగా సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి ఒకే రాజకీయ గొడుగు కింద వాటిని విలీనం చేసిన ఘనత సర్దార్ పటేల్ దే అని తెలియపరిచారు. సమైక్యతా భావన తరతరాల చైతన్యంగా ఉండాలన్నదే సర్దార్ పటేల్ ఆశయం. సమైక్యతే దేశ భవితకు మార్గము, మన అంతిమ లక్ష్యం. ఇదే ఏక్ భారత్ భారత్ స్ఫూర్తి. పటేల్ గారి నిర్దేశాన్ని శిరసావహిస్తూ దేశ ఐక్యత ప్రస్థానంలో మనమందరం భాగస్వాములు కావాలి. అప్పుడే ఈ ఉక్కు మనిషికి



నిజమైన నివాళి అర్పించినట్లు అని విద్యార్థులకు తెలియచెప్పారు.జయంతి కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ దామోదరమ్, అధ్యాపకులు,బ్రహ్మానంద రెడ్డి, రెడ్డిమస్తాన్, లక్ష్మయ్య, మోహన్ రెడ్డి, హేమలత, దశరధుడు, రంజిత్ కుమార్, నాగరాజు నాయక్ ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశంలో స్వతంత్ర న్యాయ వ్యవస్థను సంపాదించుకోవడానికి చలో హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ నుండి బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్దకు భారీగా తరలి వెళ్తున్న శ్రీకాళహస్తి ఎమ్మార్పీస్ నాయకులు. అనంతరం దళితులు ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే లక్ష్యంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడుకునే ధ్యేయంకై, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ఆశయ సాధనకై, సమరానికి



సిద్ధమైరండి. ప్రతి గ్రామం నుండి తరలి రండి అని ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఇర్ల. రాజా పిలుపునిచ్చారు. రేపు 9 గంటలకే ఇందిరా పార్క్ చేరాలి. ఈ కార్యక్రమంలో ఇర్ల.రాజా, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ మన్నేపల్లి. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు పాలూరి వెంకటముని, ఎమ్మార్పీఎస్ యువసేన పట్టణ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతిలో డాక్టర్ బత్తయ్య నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధి 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయలు, 1980లో నాలుగవ పర్యాయం ప్రధానమంత్రిగా పని చేశారని నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి కార్యదర్శిగా జీతం లేకుండా ఆమె పని చేశారని, తదుపరి ఆమె ప్రధానమంత్రి అయిన తరువాత అనేక సేవలు అందించారని, పేద ,బడుగు, బలహీన వర్గాలకు బ్యాంకు ను జాతీయం చేసిన ఘనత ఆమె దేనని,



భూసంస్కరణ చేపట్టిన ఘనత ఆమెదేనని, పేద ,బడుగు, బలహీన వర్గాలకు గృహ నిర్మాణం చేసి వారికి నీడను అందించిన ఘనత ఆమెదేనని డాక్టర్. ఎస్. బత్తైయ్యనాయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నాగూరయ్య, ప్రకాష్ రావ్, కరీముల్లా, శ్రీనివాసులు, రాజయ్య, వానమ్మ, బాణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పథక సంచాలకులు డాక్టర్ ప్రమీలమ్మ శ్రీకాళహస్తి చెంచులక్ష్మి కాలనీలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా వచ్చేటటువంటి జబ్బులు గురించి ఆరోగ్య అవగాహన కల్పించి, వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టెప్స్ మేనేజర్ భాస్కర్, ఏఎన్ఎం మౌనిక, అవుట్ వర్కర్స్ సునీత,కళావతి, కీర్తి పాల్గొనడం జరిగింది.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఏక్తా దివస్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించినసర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శ ప్రాయమని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య అన్నారు. రామచంద్రపురం మండలం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఎక్సతా దినోత్సవం లేదా రాష్ట్రీయి ఏక్తా దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో వి కోటలో వేడుకగా ఐక్యత దినోత్సవ ర్యాలీ...




**వి.కోట మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వి.కోట దేశవ్యాప్తంగా వైభవంగా జరుపబడే జాతీయ ఐక్యత దినోత్సవం కోలాహలంగా జరిగింది. స్థానిక సీఐ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యానికేతన్ కళాశాల సహకారంతో ఉక్కుమనిషి భారతదేశ తొలి ప్రధాని, దేశ హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు. సిఐ మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల బ్రిటిష్ రాచరిక పాలన తో విసిగి వేసారిన భారతమాత దాస్య సుంకలాలను తొలగించుటలో విశేష కృషి సల్పిన మహానుభావుడు వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.గుజరాత్ లో సమాన్య కుటుంబంలో పుట్టి 565 సంస్థానాలను ఏకం చేసి సమైక్యత భారత్ ను సాధించారని తెలిపారు. ఉప ప్రధానిగా, హెూం మంత్రిగా పటేల్ చేసిన గొప్ప పనులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, అంతేకాకుండా లక్ష్యాన్ని చేరుకునేందుకు అంకితభావం, క్రమశిక్షణ, ఎంతో ఓర్పు అవసరమని, విలువలతో కూడిన విద్యతోనే జీవితంలో విజయం సాధించగలరని సూచించారు. విద్యానికేతన్ కళాశాల ప్రాంగణం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీనిర్వహించి, పటేల్ గురించిన నినాదాలతో హెూరెత్తి%శీ%చారు. ప్రస్తుతం సమాజంలో సామజిక మధ్యమాల జరిగే దుష్పరిణామాలను, వాటి పర్యవసానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం డా. ఎస్ ఆర్ దామోదర్ రెడ్డీ, సివి గణేష్, ఏ డి తుకారామ్, ప్రిన్సిపాల్ మునిరత్నం, వైస్ ప్రిన్సిపల్ రమేష్,అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# 106 వ ఎఐటీయుసి ఆవిర్భావ దినోత్సవం

**– చట్టాలను యధావిధిగా కొనసాగించాలి**
**– 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి**
**– ఏఐటీయూసీ తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు డిమాండ్**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి పట్టణంలో టవర్ క్లాక్ వద్ద ఆటో కార్మికుల సమక్షంలో 106 వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా చంద్రగిరి పట్టణ సీనియర్ కామ్రేడ్ రవిచంద్ర ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి శ్రీరాములు మాట్లాడుతూ, చంద్రగిరి పట్టణంలో అనేక రంగాలలో కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్ణయాలు చేయడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆటో, అమాలి, వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండు వైఖరి విడనాడాలని లేనియెడల ఈనాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి మరింత పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.చంద్రగిరి పట్టణంలోని ఆటో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చంద్రగిరి వైపు వస్తున్న ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు చంద్రగిరి పట్టణం లోకి రాకుండా హైవే పైన తిరుపతికి వెళుతున్న కారణంగా ఆటో కార్మికు లు ఉపాధి కోల్పోవడం జరుగుతున్నదని చెప్పారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టిలో ఉంచుకొని తిరుపతి వైపు వచ్చే బస్సులన్నీ చంద్రగిరి బస్టాండ్ కు వచ్చి పోవాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాలకు గట్టిగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చంద్రగిరి ఇన్చార్జి కేవై రాజా, బాల,మణికంఠ, మునయ్య, పరంధామ, రాజేంద్ర, మోహన్ రెడ్డి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, నంది సర్కిల్ ఆటో స్టాండ్, టూ టౌన్ హైవే ఆటో స్టాండ్, సివిల్ సప్లై గోడౌన్ తదితర ప్రాంతాలలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం ఏఐటియుసి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఐ పార్టీ నియోజకవర్గ సెక్రెటరీ జనమాల గురవయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి పాల్గొని మాట్లాడుతూ1920 అక్టోబర్ 31 వతేదీన ముంబై మహానగరంలో భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని సమీకరించి కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర సాధనలో ముఖ్యమైన భూమిక పోషించింది. ఏఐటియుసి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టబడుదారులకు ఉపయోగపడే రీతిలో వారి కోరికలను అమలుపరిచే విధంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నాన్ని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుంది. అందులో భాగంగా 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాళహస్తి మండల కార్యదర్శి మించల శివకుమార్ ఏఐటియుసి నాయకులు శివ, మురళి,జనార్ధన్, అయ్యప్ప,పాండు, పుట్టయ్య దిలీప్, గిరి దయాకర్ నాయుడు, శ్రీహరి, మున్సిపల్ శానిటైజర్ వర్కర్స్ హరి,జాను, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చెందు ,వినయ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సంతకాలే మీ పిల్లల భవిష్యత్తు : కిలివేటి సంజీవయ్య

**– జీలపాటూరు లో ప్రజా ఉద్యమం కార్యక్రమం**
**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న కిలివేటి,కామిరెడ్డి**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మీరు పెడుతున్న సంతకాలే మీ పిల్లల భవిష్యత్తు కు ఉపయోగపడుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.మండలంలోని జీలపాటూరు,పెళ్లకూరు,చిల్లకూరు పంచాయతీలలో ప్రవేట్ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేద విద్యార్థులకు వైద్యవిద్య, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను మంజూరు చేస్తే, ఇపుడు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టే కుట్రలను కూటమి ప్రభుత్వం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు. బిజెపి పాలిత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వ కాలేజీలను ప్రయివేటుకు అప్పగించారా? అని ప్రశ్నించారు. పార్వతీపురంలో తాము ప్రారంభించిన వైద్యకళాశాలను కూటమి ప్రభుత్వం పూర్తిచేసి ఉంటే కురుపాంలో పచ్చకామెర్లుతో ఇద్దరు గురుకుల విద్యార్థినుల మరణం జరిగేది కాదని, బాధిత విద్యార్థినులకు విశాఖ కెజిహెచ్‌కు వైద్యానికి తెచ్చే అవసరం ఉండేది కాదన్నారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా,మండల వైసీపీ కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,వైసీపీ సీనియర్ నాయకులు మద్దాల సోమశేఖర్ రెడ్డి,వైసీపీ బి.సి. సె. ఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్,మండల మహిళా అధ్యక్షురాలు పిల్లా శైలజా,మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర, నియోజకవర్గ వాలంటీర్ వింగ్ శ్రీపురం మునిరాజ,బండి బాలు,అట్ల కృష్ణయ్య, మల్లాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కి ఘన సన్మానం

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ని చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి రెడ్డిచెర్ల నరేష్ బాబు ఆధ్వర్యంలో యర్రవారిపాలెం మండల వైఎస్సార్సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేశారని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారని అన్నారు. తిరుపతి రూరల్, తుమ్మల గుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు శుక్రవారం చేరుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం యర్రావారి పాలెం మండలం, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా సత్కరిస్తున్నారు. యర్రావారిపాలెం మండలానికి చెందిన పలువురు విద్యార్థి విభాగ నాయకులు గజ మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, చంద్రగిరి నియోజవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి, వీర నాగేధర్, సంతోష్, భాను, సాయి కుమార్, రెడ్డి ప్రసాద్ నాయుడు చందు, చోట తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ఇత్తడి తొడుగుల బహూకరణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం నందు వెలసిన వినాయక స్వామికి భక్తులు శుక్రవారం ఇత్తడి తొడుగును బహుకరించారు. పట్టణానికి చెందిన అంబూరు రవిబాబు కుటుంబ సభ్యులు చేయించిన ఇత్తడి తొడుగును ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవాళ్ళ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు వేద పండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో డిప్యూటీఈవో కృష్ణారెడ్డి అనుబంధ ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.



## జ్ఞాన ప్రసూనాంబికకు కాసుల దండ బహుకరణ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసనాంబిక అమ్మవారికి ఓ భక్తురాలు శుక్రవారం బంగారు కాసుల దండ, వెండి బిందెలను బహుకరించారు. హైదరాబాదుకు చెందిన ఇందిరా 96 గ్రాముల బంగారు కాసుల దండ, 65 గ్రాముల బరువు కలిగిన వెండి బిందెలను ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ అధికారులు ఆమెకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు వేదపండితుల ఆశీర్వచనం అందించారు.

## హక్కులపై అవగాహన అవసరం

**పెళ్లకూరు మేజర్న్యూస్ :** కుల మత బేధాలు తగవని ప్రజలందరు సమానమేనని తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ అన్నారు. మండలంలోని చెంబడిపాళెం గ్రామం నందు పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు.హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కులం,మతం,బేధం,వివక్ష,అంటరానితనం రూపుమపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీలరాణి,ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




## కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
-ప్రజల తరపున మా పోరాటం ఆగదు
-ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అత్యంత దుర్మార్గం
-అయిన వారికి కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రయివేటు రాగం
-నాలుగుదఫాల నీ పాలనలో ఒక్క ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మించావా?
-కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన పాదర్తి హరనాథ్ రెడ్డి
-నాయుడుపేటలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం





**నాయుడుపేట, మేజర్న్యూస్:** కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట మునిసిపల్ పరిధిలోని 9 , 12 వార్డులలో సూళ్లూరుపేట మాజీ ఎంఎల్ఏ కిలివేటి సంజీవయ్య ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని,వాటిని గవర్నర్ కు అందిస్తామని తెలిపారు.అలాగే నవంబర్ 04వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంద విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు.ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబీరెడ్డి మణి రెడ్డి, కార్యక్రమ పట్టణ ఇంచార్జ్ మద్దాలి సోమశేఖర్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ తంబీరెడ్డి జనార్దన్ రెడ్డి ,నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక , వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణా రెడ్డి , చదలవాడ కుమార్ , బైనా మల్లికార్జున రెడ్డి , అమరేంద్ర రెడ్డి,కటకం జయరామయ్య ,7,8 వార్డుల కౌన్సిలర్లు గంధవల్లి సిద్దయ్య , బంగారు బాబు , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి , కౌన్సిలర్లు వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## అధ్యాపకులుగా వేదాంత అభివృద్ధికి విశేష కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత 35 సంవత్సరాలగా అధ్యాపకులుగా పనిచేస్తూ విశిష్టాద్వైత వేదాంతాన్ని విద్యార్థులకు, సమాజానికి చేరువ చేయడంలో ప్రొ.కె.ఇ దేవనాథన్ విశేష కృషి చేశారని విసి ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.కె.ఇ దేవనాథన్, అప్పర్ డివిజన్ క్లర్క్ ఏ.పి.మురళీ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా వర్సిటీలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి, అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కె.వెంకట నారాయణ రావు, ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధా గోవింద త్రిపాఠి వారు ఇరువురిని ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు. విశ్వవిద్యాలయానికి వారందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఉద్యోగు విరామ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపలను శ్రీవారిని



వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్స్, విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యాపకులు ప్రొ.సి.రాఘవన్, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## దూదేకుల నూర్ బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** దూదేకుల నూర్ బాషా సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా ను రొంపిచెర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా మాట్లాడుతూ దూదేకుల నూర్ బాషా కులస్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో దూదేకుల నూర్ బాషా కుల సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి తమ పాత్ర పోషించాలని కోరారు. అనంతరం పూల మాల వేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు మంజూర్, గురు, బావాజీ సాహెబ్, ఓబులేసు, గౌస్ , రియాజ్, కిషోర్, సల్మాన్, సలీం, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. శుభారం డిగ్రీ కళాశాల విద్యార్థులతో శుభారం కళాశాల నుండి కట్టమీద వినాయకుని గుడి వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రమణ ,ఏఎస్ఐ అశ్వంత్ నారాయణ, శుభారం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, శ్రీనివాస్, అనిల్ కుమార్ బిజెపి నాయకులు పెద్ద మఠం బాబు, అరవపల్లి వెంకటరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నాగరాజ, టీవీఎస్ ప్రసాద్, రమేష్,దిలీప్, ఆది నారాయణ, ననబాల కుమార్ పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**కార్వేటినగరం (మేజర్న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు గిరిజన కాలనీ సైబన్యారాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ద్విచక్ర వాహన కలిగిన వారు రికార్డులు మరియు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే 10000 రూపాయలు అపరాధ రుసు వసూలు చేయడం జరుగుతుందన్నారు. గిరిజన కాలనీ నివసిస్తున్న ప్రజలకు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం వస్తే బ్యాంకు వివరాలు చెప్పరాదన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందస్వామి సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి



**గూడూరు మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర పాలకులు కార్మిక చట్టాలను హరిస్తూ కార్మికుల శ్రమను జలగల్లా దోచుకుంటున్నారని ఏఐటీయూసీ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం గూడూరులో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్లో ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. కార్మిక సంక్షేమ నిధులను ప్రభుత్వాలు పక్కదోవ పట్టిస్తున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె నారాయణ, షేక్ జమాలుల్లా, మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి రాఘవయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మీరా సాహెబ్, ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** సిఐటియు గూడూరు పట్టణ మాజి ప్రధాన కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ సైదాపల్లి సురేష్ మరణించడం ఉద్యమానికి లోటు అని ఆ సంగం నాయకులు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో భౌతిక కాయానికి రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి పి మునిరాజ భౌతికకాయానికి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలకు ఆకర్షితులై పార్టీలో ఆయన సేవ చేశారన్నారు. ఆయన మరణానికి సిపిఎం పార్టీ, సిఐటియు కేవీపీఎస్, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, చంద్రయ్య, బి.చంద్రయ్య, నారాయణ, రమేష్ పాల్గొన్నారు.



## ప్రాజెక్టు పరిసరాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** ఎక్కువగా కురిసిన వర్షాలకు కృష్ణాపురం జలాశయంలో శుక్రవారం రాత్రి 9 గంటలకు నీటిని విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ ఏఈ పిఎస్ భాస్కర్ రాజీవ్ అన్నారు. ఏఈ మాట్లాడుతూ జలాశయం చుట్టుప్రక్కల ప్రాంతాలకు ప్రజలు ఎవరు వెళ్లకూడదన్నారు. నీటిని విడుదల చేసేటప్పుడు సైరన్ మోగిస్తామన్నారు. ఎగువ ప్రాంతాల నుండి డ్యామ్‌లోకి నీరు చేరుతుండడంతో నీటి సామర్థ్యం పెరుగుతూ ఉందన్నారు. డ్యాం పూర్తి సామర్థ్యం నీళ్లు ఉండడం రైతులు ఇటు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ నేతకు నెలవల పరామర్శ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన పెళ్లకూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడును సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకు న్న సమయంలో అయన నివాసనికి విచ్చేసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న. టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణారెడ్డి ఉన్నారు.



## 'ది హాఫ్ డే లీవ్' సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసుల చేతులమీదుగా "ద హాఫ్ డే లీవ్" సినిమా పోస్టర్లను ఆవిష్కరించ్చారు. టిడిపి బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేను కలిసి సినిమా పోస్టర్ల ను డైరెక్టర్ కార్తీక్ ఏకక్ష, కథానాయ కుడు లోకేష్ అంగేరి, నటిమని హారిక ఆవిష్కరించారు. తిరుపతి చుట్టుపక్క పరిసర ప్రాంతాల ప్రజలు చూసి ఆనందించి మన తిరుపతి కళాకారులు 30మందికి పైగా నటించిన అందరినీ ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కార్తిక్ ఏకక్ష, యాక్టర్ డోన్ గణేష్, సునంద, శ్యాంభోల హరి, రాయచోటి సాయి, బాబ్జి, కృష్ణ, ఈశ్వర్ పాల్గొన్నారు.



## చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అభినందనల వెల్లువ





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు శుక్రవారం చేరుకున్న నేతలు అందరూ హర్షిత్ రెడ్డిని కలసి శుభాభినందనలు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రామచంద్రాపురం మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ సీనియర్ నేతలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి విద్యార్థి విభాగం నేతలు తరలివచ్చి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర పార్టీలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థివిభాగం ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, చంద్రగిరి నియోజక వర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డి, చిన్నగొట్టిల్లు మండల అధ్యక్షులు నక్కాహరినాథ్, విద్యార్థి నాయకులు ఇబ్రహీమ్, నాని, వసీం, పార్థు, హేమంత్, నవీద్, గౌస్, ఎర్రావారి పాళెం నుంచి రెడ్డిచెర్ల నరేష్ బాబు, వీర నాగేంధర్, సంతోష్, భాను, సాయి కుమార్, రెడ్డి ప్రసాద్‌నాయుడు, చందు, చోట, రామచంద్రాపురం మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత భానుకుమార్‌రెడ్డి, గోపీచౌదరి, చిరంజీవి నాయుడు, కేశవులురెడ్డి, రమేష్, ఇరగంరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం అధ్యక్షులు సుమంత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పరాసిరెడ్డి, వెంకటరామరెడ్డి, నాగార్జున రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎస్‌డిహెచ్‌ఆర్ కళాశాలలో 310 మందికి ఉద్యోగాలు

### ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించిన విద్యాసంస్థల అధినేత చక్రవర్తి రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డిహెచ్‌ఆర్ పీజీ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఆ కళాశాలలో చదువుతున్న 310 మంది విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ప్రిన్సిపల్ ఉష తెలిపారు. శుక్రవారం ఆ విద్యాసంస్థలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ప్రముఖ యం ఎన్ సి కంపెనీలైన గ్లో లాజిక్ కంపెనీలో 112 మంది, ఆల్ సెట్ కంపెనీలో 77 మంది, ఇన్ఫోసిస్ కంపెనీలో 62 మంది విద్యార్థులు, ఆటో సెన్స్ కంపెనీలో 59 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ గ్లో లాజిక్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు 6.2 లక్షల ప్యాకేజీ ఏడాదికి సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తమ కళాశాలలో ఐదవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థులు తమ కళాశాలలో కోర్సు పూర్తయిన వెంటనే చెన్నై బెంగళూరు హైదరాబాద్ లాంటి ప్రముఖ నగరాలలో ఎం ఎన్ సి కంపెనీలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారని చెప్పారు. తమ విద్యాసంస్థలలో మొదటి నుంచి క్రమశిక్షణతో కూడిన నాన్నమైనక్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. తమ కళాశాలలో చదివిన వేలాదిమంది విద్యార్థులు ఇప్పటికే ఉద్యోగాలలో స్థిరపడి ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారని, ప్రతి ఏటా తమ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగాలు పొందేందుకు కావలసిన స్కిల్ డెవలప్మెంట్ ను కూడా రూపొందించడం తమ విద్యాసంస్థల ప్రత్యేకత అని చక్రవర్తి రెడ్డి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను అందజేసి ఆయన అభినందించారు.



## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు : ఎస్ఐ





**ఓజిలి, మేజర్‌న్యూస్:** సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని ఎస్ఐ కె .శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఓజిలి మండల పరిధిలోని బట్ల కనుపూరు గ్రామంలోని దేవుని కండ్రిగ గిరిజన కాలనీలో సర్పంచ్ యనమలఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ,పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓజిలి ఎస్ఐ కె.శ్రీకాంత్, ఎంపీడీవో నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్‌చౌదరి, ఐసిడిసి సూపర్వైజర్ మణెమ్మ, నాయకులు యనమల గురవయ్య పాల్గొన్నారు. ఎస్సై కె శ్రీకాంత్ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమా నంగా అందరూ అనుభవిస్తారని ఆయన పేర్కొన్నారు.సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు.పౌరుల హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. బడీడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలని, పిల్లలను పనుల్లో పెట్టినా, పెట్టుకున్నా కేసులు నమోదు చేస్తామన్నారు. పౌర హక్కులపై అవగాహన అవసరం: ఎంపీడీవో నారాయణరెడ్డి రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఓజిలి ఎంపీడీవో నారాయణరెడ్డి తెలియజేశారు.పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే తరగతి గదులుకు ప్రారంభోత్సవం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పంలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్‌చే శనివారం ప్రారంభోత్సవం చేయనున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. సమగ్ర శిక్షణా శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎంఎస్ ఏ నిధులతో సుమారు 55 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభం చేయనున్నారు. నూతన అదనపుతరగతి గదులు, లైబ్రరీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ భవనములు ప్రారంభోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. అదేవిధంగా శనివారం ఉదయం తిరుమలయ్య పల్లి పంచాయతీ చెంచుగుడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

## ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోనిటి. వడ్డూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కేశవులు శుక్రవారం మధ్యాహ్నం ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లీలారాణి, బాల సుందరం, కాపునాడు అధ్యక్షులు పూల చైతన్య మోహన్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి చదువుతోపాటు ఆటలు పాటలు నేర్పించడం జరిగిందన్నారు. కుటుంబాని కన్నా తన ఉద్యోగానికి బాధ్యతగా పని చేశానన్నారు. అనంతరం పలువురు ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో నటరాజ్, సోమశేఖర్ నాయుడు, పలని, సెట్, శ్యామ్, రజాక్, లక్ష్మీనారాయణ, ఆశ్రఫ్, బాలాజీ, కోటి, లక్ష్మీపతి, జై శంకర్, అనిల్, మునుస్వామి, గోవిందప్ప పాల్గొన్నారు.



## సమాజాభివృద్ధికి ఎన్‌సిసి క్యాడెట్స్ సేవలు అభినందనీయం

### జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి ఎన్.సి.సి. క్యాడెట్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నేషనల్ యూనిటీ డేను పురస్కరించుకొని శుక్రవారం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో తిరుపతి ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సిసి విద్యార్థులందరూ భారతదేశం చిత్రపటం ఆకారంలో నిలబడి, జాతీయ జెండాను పట్టుకుని దేశ ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పాల్గొని, భారతదేశం చిత్రపటం ఆకారంలో నిల్చున్న ఎన్.సి.సి విద్యార్థులతో కలిసి దేశ ఐక్యతను చాటుతూ ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ భారతదేశ తొలి ఉప ప్రధాని ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత ఆయన ను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎన్.సి.సి అధికారులు , కళాశాలలు, పాఠశాలల ఎన్.సి.సి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంతో కార్యక్రమానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు ప్రజలకు మేలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా మార్చడం ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి తో పాటు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ చంద్రగిరిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్‌ఫర్‌యూనిటీ" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. చంద్రగిరిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సీఐ సురేష్ ఆధ్వర్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.నాగాలమ్మ ఆలయం కూడలి నుంచి టవర్ క్లాక్ వరకు ఫ్లాగ్ మార్చ్ చేశారు. సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కేవలం బాధ్యత కాదు, అది దేశ సేవ" అని కొనియాడారు. అమరవీరుల త్యాగం వల్లే మన సమాజం సురక్షితం" అని అన్నారు.అమరుల కుటుంబాల త్యాగం కూడా చిరస్మరణీయం" సురేష్ కుమార్ కొనియాడారు.పోలీసు శాఖ పట్ల ప్రజలు చూపుతున్న గౌరవం మా బలం అని చెప్పారు. జాతీయ ఏకతా దినోత్సవం సందర్భంగా చంద్రగిరి నాగలమ్మ మలుపు నుంచి టవర్ క్లాక్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. చంద్రగిరి తహసిల్దార్బా శివరామ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, చరిత్రలో అత్యంత ప్రాధాన్యం కలిగిన నాయకులలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఒకరని, ఆయన దృఢ సంకల్పం, దేశభక్తి, దూరదృష్టి భారత ఐక్యతకు పునాది వేశాయని కొనియాడారు. ప్రజలందరిలో 'దేశమంతా ఒక్కటే' అనే భావనను బలపరచడమే ఈ 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం," అని తహశిల్దార్ పేర్కొన్నారు.



## వైభవంగా చిలక మహాలక్ష్మి విగ్రహంప్రతిష్ట, కుంబాభిషేకం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డు శ్రీ శ్రీ పార్వతి, లక్ష్మి, సరస్వతి, స్వరూప చిలక మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం పునఃప్రతిష్ట , మహాకుంభాభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ స్వాగతం పలికారు , అనంతరం స్వామి అమ్మవార్ల మహాకుంభాభిషేకం మరియు విగ్రహం పునప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలక మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యులు వెంకట రామానాయుడు, చంద్రశేఖర్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, గోపాల్, పట్టణ ప్రముఖులు ఆవుల శ్రీనివాసులు, రాజా ముదిరాజ్, కొల్లూరు హరినాథ్ నాయుడు, తేజు, బాలగౌడ్ మరియు భక్తులు పాల్గొన్నారు.



## వెంకటాంబ ఆలయంలో 2నుంచి ఆరాధన బ్రహ్మోత్సవాలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల పరిధిలోని కర్రబల్లవోలు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటాంబ అమ్మవారి దేవస్థానం నందు 25వ మహాసమాధి ఆరాధన బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. రెండవ తేదీ గణపతి పూజ, మండపారాధన, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, నెల్లూరు వారి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడవ తేదీ గోపూజ, గణపతి పూజ, నిత్య దేవతార్చన, అష్టోత్తర శతనామ పూజ, మంగళహారతి, తీర్థప్రసాద యోగం, సాయంత్రం ఆదిపరాశక్తి హెూమ పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగవ తేదీ గణపతి పూజ, నిత్య ఆరాధన, అష్టోత్తర శతనామా పూజ, మంత్రపుష్పం, కలశ ఉద్వాసన, మధ్యాహ్నం కోలాటం, అమ్మవారి నామస్మరణ, సాయంత్రం వెంకటాంబ తల్లి వారి గ్రామో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.



## పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన






**సూళ్లూరుపేట , మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది, ఈ రక్తదాన శిబిరాన్ని డిస్పి చెంచుబాబు చేతులు మీదుగా ప్రారంభించారు, ఈ రక్తదాన శిబిరంలో సిఐ మురళీకృష్ణ రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు, అలాగే సిఐ తో పాటు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు, యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా వచ్చి రక్తాదనం చేయడం జరిగింది, స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు అద్వర్యం లో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోలీసుల అమరవీరుల సంస్మరణ లో బాగంగా నిర్వహించే రక్తదానం అంటే ప్రాణదానంతో సమానమని అన్నారు. ఈ శిభిరానికి ఇంత మంది స్వచ్ఛందగా వచ్చి రక్త దానంలో పాల్గొని విజయవంతం కావడంతో ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ రమేష్ కూడా పాల్గొన్నారు.

# జీడిరేవుల వంకకు శాశ్వత పరిష్కారం చూపుతాం

**టిడిపి నాయకులుమధుసూదన్ నాయుడు**

**సోమల/ పుంగనూరు మేజర్ న్యూస్:** సోమల మండలం లోని జీడి రేవుల వంక బ్రిడ్జి దగ్గర శుక్రవారం విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మధుసూదన్ నాయుడు మాట్లాడుతూ గత కొంతకాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు జీడి రేవుల వంక బ్రిడ్జ్ కొట్టుకుపోవడం జరిగిందని ,ఈ బ్రిడ్జి కొట్టుకుపోవడం వల్ల చుట్టుపక్కల ఉన్న సుమారు 200 గ్రామాలకు సోమలకు రావడానికిరహదారి లేకుండా పోయిందని, మన ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే, ఎం.పీ ,ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు ఈ బ్రిడ్జ్ మరమ్మతులను పట్టించుకోలేదని, ప్రజల బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులకు లేదా అన్నారు. ఈరోజు మా నాయకుల సూచనల మేరకు చుట్టుపక్కల ఉన్న 200 గ్రామాల ప్రజలు మా కూటమి నాయకులు సహాయ సహకారంతో ఈ బ్రిడ్జ్ కు తాత్కాలిక మరమ్మత్తుల చేసి రహదారిని ఏర్పాటు చేయడం జరిగిందని. కూటమి నాయకులు అందరం కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ బ్రిడ్జి విషయం తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ బోయకొండ చైర్మన్ ఎస్. కె రమణారెడ్డి, సోమల ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, పుంగనూరు సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్, సుబ్రహ్మణ్యం రాజు, దేశాధి ప్రకాష్ ,లక్ష్మణ రాజు ,ఎద్దు శేఖర్ నాయుడు, సాంబయ్య, బాలాజీ చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## ప్రతిష్టాత్మక శిక్షణకు 12 మంది విద్యార్థులు ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పారిశ్రామిక శిక్షణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ ఐటీ సంస్థ థాట్ వర్క్స్ నిర్వహించిన ఎంపిక పరిక్షలలో ఎస్పీడబ్లూ పద్మావతి పాలిటెక్నిక్ మహిళా కళాశాల విద్యార్థులు 12 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పద్మావతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక శిక్షణలో భాగంగా థాట్ వర్క్స్ సంస్థ నిర్వహించిన ఎంపిక పరీక్షలో కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి 12మంది ఎంపిక కావడం గర్వకారమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100మంది ఈ ఎంపిక పోటీలలో పాల్గొన్నారని అందులో పద్మావతి పాలిటెక్నిక్ నుంచి 12మంది ఎంపికయ్యారని తెలిపారు.

## కృష్ణానాయక్‌ను పరామర్శించిన చల్లా



**పుంగనూరు మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణ నాయక్‌ని అతని నివాస గృహం వద్ద శుక్రవారం చల్లా రామచంద్రారెడ్డి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాధవరెడ్డి ,సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి ,పోలీస్ గిరి ,ఏఎంసీ చైర్మన్ సమితి యాదవ్ ,చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ , నరేష్ రాయల్ ,ప్రసాద్ స్వామి, హరి దినేష్, పవన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన విజయానికి సహకరించిన ఆకుతోట అనుచరులు

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్లో అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్ర వారం సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ ప్రతి ప్రాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సూళ్లూరుపేట ఏ యమ్ సి . ఛైర్మన్ ఆకు తోట అనుచరలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సహకారాన్ని అందించించి కార్యక్రమం విజయానికి సహకరించి మానవత్వం చాటుకున్నారు. ఈ లాంటి మంచి కార్యక్రమానికి మేము ఎప్పుడు అందుబాటు లో ఉంటామని అన్నారు.



## టీటీడీ కళాశాలలను సందర్శించిన విద్యా కమిటీ సభ్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టీటీడీ పాలకమండలి విద్యా మండలి కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మీ శుక్రవారం టీటీడీ మహిళా జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పర్యటించారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థినిలకు హాస్టల్ సీట్ల పెంపునకై సాధ్యా సాధ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వైద్య సదుపాయాలు, సిబ్బంది లభ్యత, స్పోర్ట్, గేమ్స్, హాస్టల్ విద్యార్థులకు వేడి నీరు సౌకర్యం, ఎంట్రన్స్ పరీక్షలు, పోటీ పరీక్షలకు శిక్షణ, మొదలైన వాటిపై సుదీర్ఘంగా కళాశాల ప్రిన్సిపల్స్ తో చర్చించారు. సీట్లు పొందిన ప్రతి విద్యార్థినికి హాస్టల్ సీట్లు కేటాయించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యా శాఖ అధికారి వెంకట సునీల్, ఇంజనీరింగ్ అధికారులు, కళాశాల అధికారులు పాల్గొన్నారు.

